కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
శుక్రవారం 29 డిసెంబర్ 2023 11పేజీలు

## 'ప్రజా పాలన'ను పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి, కలెక్టర్

సూర్య, చొప్పదండి



2 లో..

# "చెత్త" ఏజెన్సీ..పనులు.. చిత్ర విచిత్రాలు..



- కరీంనగర్ డంపింగ్ యార్డ్‌లో ములుగుతున్న చెత్త
- నెలలు గడుస్తున్న జరగని బయో మైనింగ్
- నిర్ణీత సమయంలో పూర్తికాని పనులు
- అగ్రిమెంట్ నిబంధనలు పాటించని ఏజెన్సీ
- కరెంట్ బిల్లులు కట్టని స్థితిలో ఏజెన్సీ
- చెత్త మైనింగ్ లో తప్పుడు లెక్కలు
- చేయని పనికి బిల్లుల చెల్లింపులు...??
- తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్న అధికారులు
- చెత్త కుప్పలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

పేరుకు స్మార్ట్ సిటీ... కానీ నగరం మధ్యలో చెత్తకుప్ప... ఇది కరీంనగర్ నగర కార్పొరేషన్ చెత్త పరిస్థితి... కరీంనగర్ నగరంలో సేకరించిన చెత్తను డంప్ యార్డ్‌లో బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా ప్రాసెస్ చేసే ప్రాజెక్టుకు రూ.16.50 కోట్ల స్మార్ట్ సిటీ నిధులతో అధికారులు (మిగతా 2లో)



కుప్పలుగా పేరుకుపోయిన చెత్త



ఆర్‌డీఎఫ్ (చెత్త కుప్పలు) పై పెరిగిన మొక్కలు



ఆటోలో తరలిస్తున్న చెత్త

## ఆసరా" అందకపాయే.. "చేయూత" నివ్వకపాయే

- అందని పెన్షన్లతో, ఆందోళనలో లబ్ధిదారులు
- నెల గడువు ముగుస్తున్న ఇంకా అందని పెన్షన్లు



**సూర్య,రాయికల్**

ఇంటిలోకి నిత్యవసర సరుకులైన,కుటుంబ పోషణ అయిన గడిచేది పేద కుటుంబానికి "పెన్షన్" తోనే. పెన్షన్ మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు రాష్ట్రంలో,జిల్లాలో,గ్రామాల్లో కోకోల్లలు. పేదవాడి కుటుంబానికి ఆసరాగా నిలిచే ఆ పెన్షనే ఆలస్యం అవ్వడంతో ఆందోళన చెందుతున్నారు లబ్ధిదారులు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలు ఆలస్యం అవ్వడం పట్ల లబ్ధిదారుల్లో ఆందోళనతో పాటు,అయోమయం నెలకొన్నది. ఇదే నేపథ్యంలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం "ఆసరా"పథకం పేరిట వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు,వికలాంగులకు,వివిధ రకాల వ్యాధి గ్రస్తులకు అండగా ఉండేందుకు రూ.2016 పెన్షన్ అందించింది. అలాగే నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేందుకు "చేయూత" పథకం ద్వారా పెన్షన్లు అందివ్వనుంది. ఈ పథకం (మిగతా 2లో)

### సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం

# ఎన్నికల్లో ఎర్రజెండా రెపరెపలు..

- కార్మికులను ప్రసన్నం చేసుకోవడంలో విఫలమైన కాంగ్రెస్
- ప్రాతినిధ్య సంఘానికే పరిమితమైన కాంగ్రెస్ అనుబంధం ఐఎన్‌టీయుసీ

**సూర్య-గోదావరిఖని:**

హోరాహోరీగా జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో సిపిఐ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసీ) గుర్తింపు హోదాను కైవసం చేసుకోవడంతో ఎర్రజెండా రెపరెపలాడుతోంది. బుధవారం అర్ధరాత్రి వరకు సాగిన ఓట్ల లెక్కింపులో ఏఐటీయూసీకి 1999ఓట్ల ఆధిక్యత లభించింది. ఆరు జిల్లాల్లోని 11 ఏరియాల్లో (మిగతా 2లో)





# ఎమ్మెల్యేగారు జర మా గ్రామానికి బస్సు ఏపియ్యండి

**-ఉచిత బస్సు ప్రయాణం ను నోచుకోని తిప్పాయపల్లి గ్రామ మహిళలు**

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని తిప్పాయపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో గ్రామ ప్రజలు అనేక సార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకవెళ్ళిన కూడా పట్టించుకోలేదని బాధపడుతున్నారు. ప్రస్తుత చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఉత్సాహం తొ పని చేస్తున్నారు కాబట్టి ఎమ్మెల్యే గారు జర మా గ్రామానికి బస్సు ఏపియ్యండి అని గ్రామ ప్రజలు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కోరుతున్నారు. కరీంనగర్ లో ఉన్నత చదువులు చదువుతున్న విద్యార్థులు బస్సు సౌకర్యం లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. గ్రామం నుండి ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నత చదువులు కరీంనగర్ లో చదువుతున్నారు. విద్య, వైద్యం కోసం ఎక్కువగా గ్రామం నుండి కరీంనగర్ కు వెళ్తుంటారు.బస్సు సౌకర్యం లేక కొంత మంది విద్యార్థులు మధ్యలోనే ఉన్నత చదువులు ఆపివేయడం జరుగుతుంది. ఒక పక్క నూతనముగా ఏర్పడ్డ రాష్ట్ర ప్రభుత్వ%శీ% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ను కల్పించింది.కాని ప్రభుత్వం అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణం ను గ్రామానికి బస్సు సౌకర్యం లేక తిప్పాయపల్లి



గ్రామ మహిళలు పొందలేకపోతున్నారు. గతం లో వేములవాడ డిపో బస్సు వేములవాడ నుండి నల్లగొండ, తిప్పాయపల్లి, బోయిన్ పల్లి మండలం లోని మల్కాపూర్ గ్రామం, గంగాధర మండలం లోని మల్లాపూర్, గోపాల్ రావుపేట, గంగాధర మీదుగా కరీంనగర్ కు ప్రతి రోజు మూడు ట్రిప్పులు ఆర్టీసి బస్సు వచ్చింది.కరీంనగర్ డిపో బస్సు నమిలికొండ, శ్రీరాములపల్లి, తిప్పాయపల్లి, నల్లగొండ, కొడిమ్యాల మీదుగా కొండగట్టు కు బస్సు మూడు ట్రిప్పులు వచ్చింది. వేములవాడ డిపో బస్సు తిప్పాయపల్లి, శ్రీరాములపల్లి, నమిలికొండ, గ్రామాల మీదుగా జగిత్యాల కు ప్రతి రోజు మూడు ట్రిప్పులు వచ్చింది. అలాంటిది గత నాలుగు సంవత్సరాలుగా గ్రామానికి బస్సు సౌకర్యం లేక గ్రామ ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతం లో ఎమ్మెల్యే దృష్టికి అనేక సార్లు గ్రామ ప్రజలు తీసుకువెళ్లిన కూడా పట్టించుకోలేదు. ఇప్పుడు ప్రభుత్వం మారింది. గ్రామ ప్రజలు ముఖ్యంగ గ్రామ మహిళలు, యువకులు ఎక్కువ మొత్తంలో ప్రస్తుత ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు స్వచ్ఛం దంగా ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించారు. కాబట్టి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తిప్పాయపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అని గ్రామ ప్రజలు బాధపడుతున్నారు. కొత్త గా గెలిచిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం విద్యావంతుడు, ప్రజల బాధలు తెలిసిన వ్యక్తి కాబట్టి పనులు చేస్తడు అనే నమ్మకం ప్రజలలో ఉన్నది కాబట్టి గ్రామ ప్రజలు తిప్పాయపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించి గ్రామ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం ను కల్పించాలని, కరీంనగర్ లో చదువుతున్న విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించి ఉన్నత చదువులకు ఇబ్బంది కాకుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను తిప్పాయపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# "చెత్త" ఏజెన్సీ.. పనులు.. చిత్ర విచిత్రాలు

(మొదటి పేజీ తరువాయి)

అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అనుమతులు ఇవ్వగా.. 2022మే 12న డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, అండ్ ట్రాన్స్ఫర్ బేసిస్ పద్ధతిన బయో మైనింగ్ ప్రాజెక్ట్ ను అమలు చేయడానికి సి.డి.ఎం.ఏ. కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ కి అనుమతి ఇచ్చారు. ఒక మెట్రిక్ టన్ను చెత్త ను స్కాడస్టం కు 570 రూపాయలతో కొలమానం చేస్తూ..బయో మైనింగ్ ప్రక్రియ ద్వారా ప్రాసెస్ చేయుటకై హర్షిత ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, దాని జాయింట్ వెంచర్ సిరి కంస్ట్రక్షన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, డి.యం. సొల్యూషన్స్ తో అగ్రిమెంట్ చేసుకొనుటకు మేనేజింగ్ డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, కరీంనగర్ స్మార్ట్ సిటీకార్పొరేషన్ లిమిటెడ్ కు 2022 మార్చి 16న స్పెషల్ చీఫ్ సెక్రటరీ తెలంగాణ మున్సిపల్ శాఖ అధికారులు అనుమతులివ్వగా.. కరీంనగర్ స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులతో కాంట్రాక్టు ఏజెన్సీ 2022 మే నెలలో అగ్రిమెంట్ చేసుకున్నారు.ఒప్పందం జరిగిన నాటి నుండి పనుల్లో జాప్యం జరుగుతూవస్తుంది. నిర్ణీత గడువులోగా చేయాల్సిన పనులు నిర్లక్ష్యంతో వ్యవహరించడం వలన చెత్తకుప్ప రోజు రోజుకు పెరుగుతూ పోతుంది. చెత్తను బయోమైనింగ్ ప్రాసెస్ చేయకపోవడంతో స్థలభావం వలన కొత్త చెత్తను పోయడం వల్ల గుట్టలుగా పేరుకుపోతుంది. యూనిట్లో ఆర్డీఎఫ్ ద్వారా వెలుబడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు అక్కడి నుండి తరలించాలి. కానీ ఇక్కడ పనులు ప్రారంభం నుండి ఆ వ్యర్థాలను అలాగే నిలువ ఉంచడం వలన చెట్లు మొలిచే పరిస్థితి చేరుకుంది. ఇలా ప్రతి విషయంలో నిర్లక్ష్యం వహించడంతో కొత్త చెత్త వేయడానికి స్థలం లేకుండా పోయింది.



### చెత్త కుప్పలు.. లెక్కల తప్పులు...

బయో మైనింగ్ చేయవలసిన చెత్తలో కొత్త చెత్త చేరడం వలన నిర్దేశించిన టార్గెట్ లెక్కలు తప్పుతున్నాయి.ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి సరిగా 12 నెలల్లో బయో మైనింగ్ కొరకు మిషనరీ ఏర్పాటుతో పాటు 2,00,000 మెట్రిక్ టన్నుల చెత్తను మైనింగ్ చేయాలని నిర్దేశించారు.కానీ ఏజెన్సీ వారు గడువు ముగిసే నాటికి ఎన్ని మెట్రిక్ టన్నులు ప్రాసెసింగ్ అయినదో తెలవడం లేదు. పాత కొత్త చెత్త కలవడం ద్వారా చేయని బయో ప్రాసెస్ పనులకు డబ్బులు చెల్లించడం జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. దీనికితోడు సంబంధిత కంపెనీ సకాలంలో కరెంట్ బిల్లు కట్టకపోవడంతో విద్యుత్ సమస్యలు కలుగుతున్నాయి. ప్రాసెసింగ్ ఉపయోగించే వాహనాలను కూడా చెల్లింపులు చేయాలని స్థితిలో కంపెనీ ఉంది. చివరకు పనిచేసే ఉద్యోగాలకు సైతం జీతాలు చెల్లించని సంస్థకు బయో మైనింగ్ పనులు ఇవ్వడం పట్ల భిన్న అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు తూతు మంత్రంగా నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. సదరు ఏజెన్సీ గడువు ముగిసిన... సకాలంలో పనులు పూర్తిచేయకపోయినా... దాని కాంట్రాక్ట్ను పొడిగించడం విడ్డూరం...

# ఆసరా" అందకపాయే..

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లబ్ధిదారునికి రూ.4016 పెన్షన్ అందివ్వనున్నట్లు పేర్కొంది.కానీ రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టి 20 రోజులు గడుస్తున్న ప్రభుత్వం లబ్ధిదారులకు పెన్షన్లు మంజూరు చేయకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన తో పాటు అయోమయానికి గురవుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలలో పెన్షన్ డబ్బుల మీద ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు చాలా ఉన్నాయి.అంతేగాకుండా పెన్షన్ వస్తేనే పూట గడిచే కుటుంబాలు సైతం మారుమూల గ్రామాల్లో ఉన్నాయి.దీంతో గత నవంబర్ నెల పెన్షన్ రాక పోవడం,ప్రస్తుతం డిసెంబర్ నెల కూడా పూర్తి కావస్తున్న లబ్ధిదారులకు పెన్షన్ అందకపోవడం పట్ల తీవ్ర ఆందోళన చెందుతున్నారు.గత ప్రభుత్వం అందించే "ఆసరా" అందకపాయే, ప్రస్తుత ప్రభుత్వం "చేయూత"నివ్వకపాయే అంటూ గ్రామాల్లో పెన్షన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి లబ్ధిదారులకు డిసెంబర్ నెల పూర్తయ్యే లోగానైనా పెన్షన్ చేతికందేల చూడాలని పెన్షన్ లబ్ధిదారులు కోరుతున్నారు.

# 'ప్రజా పాలన"ను పరిశీలించిన జిల్లా నోడల్ అధికారి, కలెక్టర్

**సూర్య చొప్పదండి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టత్మా కంగా చేపట్టిన ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీ దరఖా స్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా నోడల్ అధికారి ఎ.దేవసేన, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. చొప్పదండి మండలం చాకుంట, ఆర్నకొండ గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు బాధితులను కలెక్టర్ కార్యక్రమం గురించి ఎలా తెలుసు, ఎందుకు దరఖాస్తు చేసుకుంటున్నారు అని అరా తీశారు. వృద్ధులకు, మహిళల కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ చిలుక రవీందర్,ఆర్నకొండ, చాకుంట సర్పంచ్లు దామెర విద్యాసాగర్ రెడ్డి, పెద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఆరు గ్యారెంటీల పథకాలు

**సూర్య వెల్గటూర్**



ప్రజాపాలన ద్వారా ఆరు గ్యారెంటీ పథకాలు ప్రతి కుటుంబానికి అందాలని, ప్రతి కుటుంబం సుఖ సంతోషంగా ఉండాలనేదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఐదు గ్యారెంటీ పథకాలకు సంబంధించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమాన్ని జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో ప్రారంభించారు.అలాగే కోటిలింగాల గ్రామంలో అధికారులు ప్రజాపాలన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేపట్టినటువంటి ఆరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడి లక్ష్మీ నారాయణ,తహసీల్దార్ శేఖర్,మండల అభివృద్ధి అధికారి సంజీవరావు,సర్పంచ్ లు మెరుగు మురళీ గౌడ్,నక్క మౌనిక రవితేజ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సందీప్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తల,సిఏ లు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఎర్రజెండా రెపరెపలు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రాతినిధ్య సంఘాలు, గుర్తింపు సంఘం ఎన్నికకు బుధవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. సింగరేణి కార్మికుల్లో మొత్తం 39,773 ఉండగా 37,451 మంది కార్మికులు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలైన 37, 451 ఓట్లలో నుండి ఏఐటియుసి కి 16,177 ఓట్లు, ఐఎన్ టియుసి కి 14,178 ఓట్లు రాగా 1,999 ఓట్ల తేడాతో ఏఐటియుసి గుర్తింపు హోదాను ఎగురేసుకపోయింది. వివరాల్లోకి వెళితే సింగరేణి బొగ్గు గనులు విస్తరించి ఉన్న 11 ఏరియాలలో 5 చోట్ల ఏఐటీయూసీ, 6 చోట్ల ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘాలుగా గెలుపొందాయి. బెల్లంపల్లి రీజియన్ పరిధిలోని బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాల్లో ఏఐటీయూసీ విజయం సాధించింది. రామగుండం రీజియన్లోని రామగుండం ఏరియా-1, 2 లలో ఏఐటీయూసీ, రామగుండం-3లో ఐఎన్టీయుసీ విజయం సాధించింది. కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయం, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు, భూపాలపల్లి ఏరియాల్లో ఐఎన్టీయూసీ కి కార్మికులు పట్టం కట్టారు. ఈ ఎన్నికల్లో 94.20 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యధికంగా ఇల్లెందు ఏరియాలో 98.37 శాతం, అతి తక్కువగా శ్రీరాంపూర్, రామగుండం-3 ఏరియాల్లో 93 శాతం ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగియగానే బ్యాలెట్ పెట్టెలను లెక్కింపు కేంద్రాలకు తరలించారు. రాత్రి 7 గంటల నుంచి డివిజన్ ల వారీగా ఓట్ల లెక్కింపు చేపట్టారు. సింగరేణి ఎన్నికల ప్రధానాధికారి శ్రీనివాసులు పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు. సింగరేణి కాలరీస్లో ఏడోసారి జరిగిన కార్మిక సంఘం ఎన్నికల్లో ఏఐటీయూసీకి గుర్తింపు సంఘం హోదా లభించింది. ఎన్నికల్లో చివరి వరకు ఏఐటీయూసీకి కాంగ్రెస్ అనుబంధ కార్మికసంఘం సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టీయూసీ) గట్టి పోటీ ఇచ్చింది. కొత్తగూడెం కార్పొరేట్, కొత్తగూడెం, మణుగూరు, ఇల్లెందు, రామగుండం-3, భూపాలపల్లి డివిజన్ లలో ఐఎన్టీయూసీ గెలుపొంది ప్రాతినిధ్య సంఘంగా ఎన్నికయింది. ఖమ్మం జిల్లాలోని నాలుగు డివిజన్ లలో కూడా ఐఎన్ టీయుసీ విజయం సాధించినప్పటికీ గుర్తింపు హోదాను కైవసం చేసుకోలేకపోయింది. ప్రధాన ఏరియాలతో పాటు మెజారిటీ ఓట్లు సాధించిన ఏఐటీయూసీకి గుర్తింపు కార్మిక సంఘం హోదా దక్కింది. ఏఐటీయూసీకి మూడు వేల ఓట్ల పైచిలుకు మెజార్టీని సాధించింది. ఒక్క శ్రీరాంపూర్ డివిజన్ లోనే 2166 ఓట్ల మెజార్టీని ఏఐటీయూసీ సాధిం చింది. మందమర్రి ఏరియాలో 261 ఓట్లతో ఏఐటీయూసీ విజయం సాధించింది. సింగరే ణి చరిత్రలో గుర్తింపు సంఘంగా ఏఐటీయూసీకి నాలుగో సారి ఎన్నికైంది. ఈ ఎన్నికల్లో మొత్తం 13 సంఘాలు పోటీ పడగా ఏఐటీయూసీని గుర్తింపు కార్మిక సంఘంగా, ఐఎన్టీయూసీని ప్రాతినిధ్య సంఘంగా కార్మి కులు ఆమోదిం చారు. జాతీయ కార్మిక సంఘా లైన హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ ఏ ఒక్క డివిజన్లో కూడా కనీసం ప్రాతినిధ్యాన్ని కూడా దక్కించుకో లేకపోయాయి. ఏఐటీయూసీకి బీఆర్ ఎస్ అనుబంధ 'తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం' బేషరతుగా మద్దతు ప్రకటించ డంతో విజయం దక్కింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి వ్యాప్తంగా ఓటర్లు కాంగ్రెస్కు పట్టం కట్టారు. సింగరేణి పరిధిలోని పది అసెంబ్లీ సెగ్మెంట్లలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన ప్పటికీ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కార్మికులను ప్రసన్నం చేసుకోవడంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు విఫలమయ్యారా లేక కాంగ్రెస్ పార్టీపై అప్పుడే వ్యతిరేకత మొదలైందా అనే చర్చ కోల్ బెల్ట్ ప్రాంతంలో జోరుగా సాగుతోంది.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వీణవంక బస్టాండ్ దగ్గర నాయకులు పార్టీ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జెండా ఎగరవేయడం ఎంతో సంతోషంగా ఉందని, కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన కార్యక్రమంతో ముందుకు వస్తుందని, ప్రతి ఒక్కరు ప్రతి ఒక్క లబ్ధిదారులు యొక్క అవకాశాన్ని వినియోగించుకొని లబ్ధి పొందాలని, నిరుపేదల కోసం చేపడుతున్న కార్యక్రమాన్ని ఈ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల వద్దకే పాలన దిశగా ఈ యొక్క కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. వచ్చే నెల 6వ తారీఖు వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి, గృహ జ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత, రైతు భరోసా, రేషన్ కార్డ్ సవరణ తో పాటు నూతన రేషన్ కార్డు కొరకు అప్లై చేసుకోవాలని వారు సూచించారు. దరఖాస్తుదారుడు ఫోటో, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఫోన్ నెంబర్, కుటుంబ సభ్యుల ఆధార్ నెంబర్లు, గ్యాస్ కలెక్షన్ నెంబర్, గ్యాస్ ఏజెన్సీ పేరు, పట్టా పాస్ బుక్ నెంబర్, సర్వేనెంబర్, విస్తీర్ణం, జాబ్ కార్డ్ నెంబర్, గృహ విద్యుత్ మీటర్ కలెక్షన్ నెంబర్, దివ్యాంగుల ఏదో సదరం సర్టిఫికెట్ జత చేసి దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల కోసం రూపొందించిన దరఖాస్తులు గ్రామ సభల్లో అధికారులు అందిస్తారని, వాటిని పరిశీలించి పారదర్శకంగా లబ్ధిదారులకు ఎంపిక చేస్తారని అన్నారు. దరఖాస్తు స్వీకరణ నిరంతర పార్టీగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్ర భగవాన్ రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, జీడి దేవేందర్, సంధి సురేందర్ రెడ్డి, సింగిరెడ్డి సమ్మిరెడ్డి, సునీల్, యాదగిరి, సాయిలు, ఎల్లవేన సదయ్య, రజాక్, అనిల్ రెడ్డి, గట్టయ్య, శ్రీకాంత్, లక్ష్మణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయానికి 20,116 విరాళం

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో నిర్మించిన శ్రీ వెంకటేశ్వర మణికంఠ ఆలయ అభివృద్ధికి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి 20,116 రూపాయలు విరాళం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ అధ్యక్షులు బోడిగే వెంకటేష్ గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్,ఉసికే శేషు, గుర్రం సమర్, చేపూరి సత్యం,బత్తిని సంపత్, ఎన్నం మునిందర్, మునిగాల సుధాకర్ గౌడ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ వృద్ధాశ్రమము, స్వాధార్ హెూం పరిశీలించిన సీనియర్ సివిల్ జడ్జి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పట్టణంలోని ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల వసతి గృహంలో జాతీయ న్యాయ సేవా అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జికే వెంకటేష్ ఆశ్రమాన్ని సందర్శించి అందుతున్న సౌకర్యాల గురించి విచారించారు. ఈ సందర్భంగా వృద్ధులకు వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే పట్టణంలోని స్వాధార్ హెూంనీ పరిశీలించి సౌకర్యాల గురించి అందరితో మాట్లాడి తెలుసుకున్నారు. అలాగే భార్యా భర్తలు క్షణికావే శానికిలోనై గొడవలు చేసుకుంటూ వెళ్తే పిల్లల యొక్క బంగారు భవిష్యత్తు పాడవుతుందని, బాల్యంలో వారిపై ఎటువంటి చెడు ప్రభావము పడకుండా వారి యొక్క భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భార్యా భర్తలు గొడవలు పడకుండా కలిసిమెలిసి పిల్లలని సక్రమమైన మార్గంలో నిలిపి వారికి ఒక మంచి భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు. చదువుకోలేని పరిస్థితిలో ఉన్న బాలికలను వీలైనంత త్వరితగతిన పాఠశాలలో చేర్పించాలని ఆదేశించారు. ఇట్టి కార్యక్రమంలో ఎలాంటి న్యాయపరమైన సహాయాన్ని అందించడానికైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, వృద్ధాశ్రమం వార్డెన్ రాధిక,స్వాదార్ గ్రుహం నిర్వాహకులు రమ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామంలో కరీంనగర్ – వరంగల్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందినట్లు పట్టణ సిఐ బొల్లం రమేష్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం... మండలంలోని సింగాపూర్ గ్రామానికి చెందిన వాడి అనిల్ రెడ్డి (29 ) జమ్మికుంట లోని ఓ ప్రైవేట్ ఫైనాన్స్ లో పని చేస్తున్నట్లు పేర్కొన్నారు. తను విధులు నిర్వహించుకుని ఇంటికి వస్తుండగా తుమ్మనపల్లి శివారులోని ఓ టిప్పర్ లారీ ఢీకొట్టినట్లు, ఈ ప్రమాదంలో అనిల్ రెడ్డి తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రవీందర్ రెడ్డి ఫిర్యాదు మేరకు టిప్పర్ లారీ ని అతివేగంగా, అజాగ్రత్తగా నడిపిన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఆది లోనే కొత్త ప్రభుత్వ లక్ష్యానికి గండి కొట్టిన అధికారులు

### – ప్రజా పాలన కు మీడియా నో సమాచారం

**సూర్య, చొప్పదండి**

నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యానికి ఆది లోనే అధికార గణం గండి కొట్టింది.9 ఏళ్ల నిరంకుశ, నియంత్రత్వ పాలనకు చరమ గీతం పాడుతూ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు అంటూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం డంకా బజాయించి చెప్తోంది. కాని అధికార యంత్రాంగం మాత్రం అందుకు విరుద్ధంగా గత ప్రభుత్వ ఏక పక్ష ధోరణి , అణిచివేత విధానం నుండి ఇంకా బయటకు వచ్చినట్లు కనబటం లేదనే విమర్శలు తలెత్తుతున్నాయి. నూతన ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన మొట్ట మొదటి కార్యక్రమం ప్రజా పాలన అభయ హస్తం భరోసా కార్యక్రమం. దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి మెదలు కొని మంత్రులు, ఎమ్మెల్యే ల వరకు ప్రచార మధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తుండగా చొప్పదండి లో మాత్రం అధికారులు ఆది లోనే హంస గీతం పాడారు. ఇంతటి ప్రతిష్టాత్మక కార్యక్రమానికి మీడియా కు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు.స్వయంగా జిల్లా నోడల్ అధికారి, జిల్లా కలెక్టర్ హాజరై పరిశీలించినప్పటికీ అధికార యంత్రాంగం మీడియా కు సమాచారం అందించకపోవడంలో ఆంతర్యం ఏమిటో వారికే తెలియాలంటూ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రభుత్వ కార్యక్రమాలు, లక్ష్యాలను విజయవంతం చేయడంలో నిర్లక్ష్యం వీడేలా చూడాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఆర్బిఐ వారి అవగాహన సదస్సు,

**సూర్య,కరీంనగర్ రూరల్**



స్థానిక అల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పి.జి. కళాశాలలో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో మహిళల ఉద్యోగ అవకాశాలు అనే అంశం మీద అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. నిర్వహించిన సమావేశంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్రెడ్డి గౌరవ అధ్యక్షులుగా ఉన్నారు. రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా, హైదరాబాద్ బ్రాంచ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ప్రభుతి సమాల్, శ్రీమతి తాన్యాసంగ్మా, మేనేజర్, ఆర్.బి.ఐ. హైదరాబాద్ శ్రీమతి వసుప్రద, అసిస్టెంట్ మేనేజర్, ఆర్.బి.ఐ హైదరాబాద్ ప్రసంగించారు. వారి ప్రసంగంతో పాటు పవర్పాయింట్ ప్రెజెంటేషన్లో రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలో మహిళాలకు ఉద్యోగ అవకాశాలను వివరిస్తూ పరీక్షా విధానంతో పాటుగా మూడు దశలలో నిర్వహించే ఉద్యోగానికి ప్రతి సెక్షన్కు సంబంధించిన ప్రశ్నలను అలాగే మూడవ దశలో నిర్వహించే పర్సనల్ ఇంటర్వ్యూలో పాటించే నియమాలను విశదీకరించారు. వి.రవీందర్రెడ్డి మాట్లాడుతూ రెండవ దశలో ఉపయోగపడే జనరల్ స్టడీస్ మీద పట్టు సాధించాలని, జాతీయ స్థాయిలో తమ విద్యార్థినులు అవకాశాలను అంది పుచ్చుకోవాలని ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్ గారు. వైస్ ప్రిన్సిపాల్స్, బి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్రెడ్డి మరియు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలి

**– అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజల సంక్షేమం, అభివృద్ధి, మెరుగైన ప్రజా పాలనను అందిం చడం కోసం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు.గురువారం కరీంనగర్ పట్టణంలోని భగత్ నగర్, గోదాం గడ్డ, ఆరేపల్లి, మల్కాపూర్ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమమును అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియం చేసుకోవాలని ఆయన తెలిపారు. రేషన్ కార్డు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తు ఫారాలను తప్పులు లేకుండా నింపి అధికారులకు అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీనివాస్, కార్పొరేటర్ తోటరాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల సెకండరీ పాఠశాల కేసి క్యాంపులోని ఎంజిపి గురుకుల పాఠశాలలో గురువారం మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞాన పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మూఢ నమ్మకాలు, సైన్స్ మ్యాజిక్ అనే అంశాలపై పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ మ్యాజిక్ లెక్చరరీ చంద్రయ్య, మానవ వికాస వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెంటాల బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయురాలు బొరగాల తిరుమల, ప్రిన్సిపాల్ వి. మీనాక్షి, బి. తిరుమల, జి. రోజారాణి, యం. మాధవి లత, సొల్లు సారయ్య, ఎల్. శ్రీనివాస్, ఇ. స్వామి రావు, యం. రాములు, కె. శోభరాణి, భోగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ వేడుకలను గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిన కాలం నుండి నేటి వరకు సాధించిన విజయాలను పలువురు వివరించారు. పేదల పక్షపాతిగా కాంగ్రెస్ పార్టీ చేసిన అనేక పథకాల గురించి వివరించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొల్లూరు కిరణ్ కుమార్, నాయకులు సొల్లు దశరథం, కొలిపాక శంకర్, కాజీపేట శ్రీనివాస్, శ్రీనివాస్ పటేల్, ఖాలిక్ హుస్సేన్, మిడిదొడ్డి రాజు, ఆలేటి సుశీల, లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, యండి అఫ్సర్, మిడిదొడ్డి శ్రీనివాస్, ఖలీద్, కుడికాల శ్రీనివాస్, మోరె తిరుపతి, అజయ్, జలీల్, సలీం, అప్పల రఘుపతి, రాకేష్, ఎండి. తౌసీఫ్, సదయ్య, రాంచందర్, విజయ్, విష్ణు, సొల్లు సునిత, ఇప్పలపల్లి చంద్రశేఖర్, రామకృష్ణ, కరీమా, లక్ష్మీ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన అభయ హస్తం గ్యారెంటీ లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను అమలు చేయాలనే లక్ష్యంతో వీణవంక మండలం చల్లూరు గ్రామం, వీణవంక గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టినటువంటి ఆరు గ్యారెంటీలు మహా లక్ష్మి, గృహ జ్యోతి, యువ వికాసం, ఇందిరమ్మ ఇల్లు, చేయూత, రైతు భరోసా దరఖాస్తుదారులు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన మండల ప్రజలను కోరారు. దరఖాస్తు విధానం గురించి తెలియజేసి పలు సూచనలు అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ లతా శ్రీనివాస్, సింగల్ విండో అధ్యక్షులు విజయ భాస్కర్ రెడ్డి, సర్పంచ్ జ్యోతి రమేష్, నీల కుమారస్వామి, కొత్తిరెడ్డి కాంతారెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మాడ సాధవరెడ్డి, బండ కిషన్ రెడ్డి, భానుచందర్, తాళ్లపల్లి మహేష్, నీలా పున్నమి చందర్, అనిల్, ఎమ్మార్వో తిరుమల రావు, ఎంపీడీవో శ్రీనివాస్, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కు ప్రజల నుండి భారీ స్పందన

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ప్రజా పాలన కు ప్రజల నుండి భారీ స్పందన రావడం జరిగింది. నూతనంగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలి సారిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల తో ప్రజా పాలన కార్యక్రమం కొడిమ్యాల మండలం లో గురువారం రోజు ప్రారంభం అయింది. మొదటి రోజు కొడిమ్యాల, శనివారంపేట, సింతాల్లపల్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామ సభలు జరిగాయి. మూడు గ్రామాలలో పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు సంబంధించిన దరకాస్తులు చేసుకున్నారు. కొడిమ్యాల గ్రామం లో 1339, చింతాల్లపల్లి గ్రామం లో 141, శనివారంపేట గ్రామం లో 107,మంది దరకాస్తులు చేసుకున్నారు. అని మండల అదికారులు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, తహశీల్దార్, మండల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు గ్యారెంటీలను అందిస్తాం

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**సూర్య ధర్మపురి:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి నియోజక వర్గ శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం ధర్మపురి మునిసిపల్ కార్యాలయ ఆవరణలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బ ంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు చేసిన వాగ్దానాలను వంద రోజుల్లో అమలు పరచడం జరుగుతుందని, పేద ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయణం, ఆరోగ్య శ్రీ పథకం క్రింద 10 లక్షల వరకు వైద్య చికిత్సలు అందించే ఫైల్ పై సంతకం చేశామని తెలిపారు. వంద రోజుల్లో



మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల కార్యక్ర మాలను అమలు పరుస్తామని వివరిం చారు. ఇచ్చిన మాటలను అమలు పరుస్తూ, సూచనలు కూడా అందిస్తూ, ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చ డానికి సహకరిం చాలని కోరారు. ప్రజల సమస్యలు తెలుసుకొని పరస్కరించడానికి ప్రజల ముంగిట్లోకి ప్రభుత్వ అధికారులు రావడం జరుగుతున్నదని తెలిపారు. అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, సమస్యలు తెలుసుకొని పరిష్కరించే దిశగా పనిచేస్తానని తెలిపారు. మునిసిపల్ చైర్ పర్సన్ సంగి సత్తెమ్మ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకొని సద్వినియోగ పరచికోవాలని తెలిపారు. మహిళలు ఇచ్చిన దరఖాస్తు ఫారాలను అధికారులు స్వీకరించారు. అంతకుముందు నియోజక వర్గం ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి కె.లక్ష్మి నారాయణ కార్యక్రమంపై వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రమేష్, వైస్ చైర్మన్ రామన్న, మండల ప్రత్యేక అధికారి రోహిత్, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల నాగలక్ష్మి, కౌన్సిలర్ లు సయ్యద్ యూనస్, అనంతుల విజయలక్ష్మి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## సూర్య జగిత్యాల

## "ప్రజాపాలన" దరఖాస్తుల స్వీకరణకు పకడ్బందీ చర్యలు

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్.**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజాపాలనలో దరఖాస్తుదారులు ప్రశాంత వాతావరణం లో అర్జీ పెట్టు కునేలా భద్రతా చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా లో గల అన్ని గ్రామ పంచాయితీలలో కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి వివిద పథకాలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించేలా పకడ్బందీగా భద్రతా చర్యలు చేపట్టామన్నారు. అర్హులైన ప్రజలు స్వేచ్ఛగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా లో గల పలు ప్రజాపాలన సెంటర్స్ ను నేరుగా సందర్శించి కార్యక్రమ ఏర్పాట్లను ఎస్.పి పర్యవేక్షించారు. ఎస్పీ వెంట డిఎస్పి వెంకటస్వామి, రూరల్ సి.ఐ ఆరిఫ్ అలీ ఖాన్ పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో రజత,కాంస్య పతకాలు సాధించిన ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థులు

**సూర్య,కోరుట్ల టౌన్**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విరూపాక్షి గార్డెన్ లో తెలంగాణ స్టేట్ లెవెల్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు డిసెంబర్ 24న నిర్వహించారు. నాల్గవ రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో కటాస్, కుమ్మితే విభాగాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు ఇందూరి హర్షిత్ (3వ తరగతి) 2 కాంస్య పతకాలు,కుందారపు భస్విధర్ (5వ తరగతి),1రజత పతకం, 1కాంస్య పతకం, జే.షణ్ముఖ తేజ (8వ తరగతి),1రజత పతకం, 1కాంస్య పతకాలు సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాం డెంట్ తుమ్మనపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు, మానసిక ఉల్లాసానికి, ఆత్మరక్షణకు కరాటేలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడ తాయని తెలిపారు.అనంతరం పతకాలు సాధించిన విద్యార్థులను,కోచ్ అల్లె రమేష్ ను కరస్పాండెంట్ తుమ్మనపెల్లి సత్యనారాయణ సన్మాని%శీ%చారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, తుమ్మనపల్లి మనోజ్ కుమార్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

**- ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు ప్రభుత్వం శ్రీకారం.**

**- కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకల్లో నాయకుల వెల్లడి**

**సూర్య,రాయికల్**



కొత్తగా కొలువుదీరిన కాంగ్రెస్ ప్రభుత్వం "ప్రజాపాలన కార్యక్రమం"తో 6 గ్యారంటీ పథకాల అమలుకు శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే నిరుపేద వర్గాలకు పథకాలు నేరుగా అందాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 21వ రోజుల్లోనే ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను సమర్ధవంతంగా అమలుపరి చేందుకు "ప్రజాపాలన" కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతుబంధు, పెన్షన్ వంటి పథకాలు కొనసాగిస్తూ ఆరు గ్యారెంటీ పథకాలు అర్హులైన ప్రజలందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఉద్దేశపూర్వకంగా కొన్ని రాజకీయ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అలాంటి వారి మాటలను నమ్మి ప్రజలు మోసపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యేడి మహిపాల్ రెడ్డి,నాయకులు ఎద్దండి దివాకర్,బత్తిని భూమయ్య, షాకీర్, మున్ను, చౌడారపు లక్ష్మీనారాయణ, పొన్నం శ్రీకాంత్, రాకేష్ నాయక్,మోఖిన్,బొంగోని భూమాగౌడ్, మహమ్మద్ షాఖీర్, మోబిన్, దాసరి గంగాధర్,బాపురపు రాజీవ్,బత్తిని నాగరాజ్,కటుకం సాయి, సుదవేణి మురళి గౌడ్,కిరణ్, మరంపెల్లి రాంకీ పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని కల్లూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆవి ర్భావ దినోత్స వాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనం గా జరిపారు. ఈ సందర్భంగా కోరుట్ల కాంగ్రెస్ నాయకులు జువ్వాడి నర్సింగ రావు, జువ్వాడి కృష్ణరావు పాల్గొని మాట్లాడారు గత ప్రభుత్వం తెలంగాణ ను అప్పుల తెలంగాణ గా మార్చిందని తెలిపారు. కాంగ్రెస్ఆ పార్టీ 6 గ్యారంటీ లను తొందరలోని అమల్పారుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పలువురిని కల్లూర్ గ్రామ ఎంపీటీసీ చీటీనేని లత రమేష్. మాదాపూర్.మాజీ ఎంపీటీసీ పడాల లచ్చన్న .మాజీ సర్పంచ్ ఎండీ సలీమ్ మాజీ ఉప సర్పంచ్ జంగా స్వామి మున్నూరు కాపు యూత్ అధ్యక్షుడు గంజి రెడ్డి, గజం కిసాన్, ఒడ్డెర సంఘ నాయకులు. ఎల్లయ్య. సంపత్‌లతో కల్లూర్ గ్రామ పెద్దలు దాదాపు 20 మంది ని జువ్వడి నర్సింగ రావు పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షులు కొంతం రాజాం, కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కల్లూర్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి వెంకటేష్ మాదాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు. మల్లారెడ్డి.మాదాపూర్ ఎంపీటీసీ కృష్ణరెడ్డి.కల్లూర్ మాజీ వార్డు నంబర్ ఖదీర్. పుల్లూరి శ్రీనివాస్. దొమ్మటి. భూమయ్య. రసూల్.ధనని లక్ష్మణ్.తర్రా రాజేష్.తర్రా రమేష్. బాబయ్య పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించిన ఎంపీపీ చిట్టిబాబు

**సూర్య ధర్మపురి:**



మండలంలోని బుద్దేశి పల్లెలోని ప్రజా పాలన కార్యక్రమాన్ని ధర్మపురి ఎంపీపీ ఎడ్ల చిట్టిబాబు సందర్శిం చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 28 నుండి నుండి జనవరి 6 వరకు జరగనుంది. ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని బుద్దేష్ పల్లి, గాదెపెల్లి, దుబ్బల గూడెం బోదరి నక్కల చెరువు గూడే లలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. బుద్దేష్ పల్లె దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను మండల పరిషత్ అధ్యక్షులు శ్రీ ఎడ్ల చిట్టిబాబు, జెడ్పిటిసి బత్తిని అరుణలు సందర్శించి, దరఖాస్తు స్వీకరణ విధానాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి, బుద్దేష్ పల్లి పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య, మెట్ పల్లి టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సి పల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ అన్నా రు. గురువారం ఈ పట్టణంలోని ఇరవై ఆరు వార్డులలో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం అయన మాట్లాడారు. కేంద్రాల వద్ద మహాలక్ష్మి పథకం, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇల్లు, గృహ జ్యోతి పథకం, మరియు చేయూత పథకాల యొక్క దరఖాస్తులు ఎటువంటి సమస్యలు లేకుండా అదనంగా ఒక కౌంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం అరు గంటల వరకు ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమం గురువారం మొదలుకొని జనవరి 4 వరకు జరుగుతుందని తెలియజేశారు.ప్రజా పాలన లో మొదటిరోజు 1870 దరఖాస్తులు వచ్చాయని కమిషనర్ తెలిపారు . ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు కౌన్సిలర్లు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## వార్డు మెంబర్ తల్లికి ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య బీర్పూర్**



బీర్పూరు మండలం తుంగూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ ప్రస్తుత వార్డ్ మెంబర్ ఆడెపు రవి తల్లి ఇటీవల ద్వి చక్ర వాహనం ఢీ కొని ఎడమ చేతికి గాయం కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల గీత నర్సింగ్ హెూంకు తరలించగా వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గురువారం హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులకు సూచించారు.

## అర్బన్ మండల ప్రత్యేకాధికారి రాజ్ కుమార్

**సూర్య జగిత్యాల**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ జగిత్యాల అర్బన్ మండల ప్రత్యేకాధికారి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే. రాజ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల అర్బన్ మండలం మోతె గ్రామం లో ఆరు గ్యారంటీ ల పథకాల దరఖాస్తుల ను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శైలజరాని, జడ్పీటీసీ మహేష్, సర్పంచ్ స్వప్నరాజేశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు

## రాముడి బాటలో నడుస్తా

**- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



శ్రీ రాముడిని ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడుస్తానని పట్ట భద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని కోదండ రామా లయం లో గురువారం అయోధ్య రామయ్య అక్షింతలు పట్టభద్రుల ఎమ్మెల్సీ తీసుకొని, పూజలు చేశారు. కోదండ రామాలయంలో రాముల అక్షింతలు తాంబూలం నెత్తిన ఎత్తుకొని ఆలయం లో పూజలు చేశారు. శ్రీరాముడు సన్మర్గానికి మార్గదర్శకుడని, ప్రతి ఒక్కరూ రాముడిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. రామాలయం లో కళ్యాణ మటపం నిర్మాణం చేపట్టానని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. కోదండ రామాలయం అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాముడిలా అందరూ వ్యక్తిత్వం పెంపొందించుకోవాలన్నారు.

## 4 తులాల బంగారం చోరీ

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణంలోని విజయపురి కాలనీలో గురు వారం తెల్లవారుజామున చోరీ జరిగింది. కాలనీలోని ఓ ఇంట్లో చోరబడి 4 తులాల బంగారం ఎత్తుకెళ్లారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని వివరాలు సేకరించి, కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేపట్టారు.

# ప్రజల వద్దకు పాలన అందించేందుకు 'ప్రజా పాలన'

**- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు - అర్హులైన ప్రతి ఒక్కరికి 6 గ్యారంటీ పథకాలు**

**- ప్రజా పాలన సభలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే**

**సూర్య- పెద్దపల్లి రూరల్**

ప్రజల వద్దకు పాలన అందించేందుకు ప్రజా పాలన కార్యక్రమం రూపకల్పన చేశామని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమ ణారావు అన్నారు. గురువారం పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు మండ లంలోని హనుమంతుని పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామ సభలో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజాపాలన గ్రామ సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని సంభందిత అధికారులు చదివి వినిపించారు. అనంతరం పెద్దపల్లి ఎమ్మెల్యే చిం తకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశు ద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు



భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కింద దరఖాస్తులు స్వీకరిస్తున్నామని, గ్రామంలోని ప్రతి కుటుంబం వారి కుటుంబ పరిధిలో రావాల్సిన పథకాలకు దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో సమర్పించాలని తెలిపారు. గ్రామ ంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖా స్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని, గ్రామంలోని అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అనవసరమైన అపోహలు పెట్టుకోవద్దని అన్నారు. 6 గ్యారంటీలను బాధ్యతా యుతంగా అమలు చేయడం జరుగుతుందని, ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీ మాల, ఎంపీడీఓ రాజు, సర్పంచ్ సదయ్య, ఏ పీఎం దివ్య, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## కమ్ముకున్న పొగ మంచు

**- వాహనాల రాకపోకలకు ఇబ్బందులు**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల పరిసర ప్రాంతంలో గురువారం ఉదయము 5 గంటల నుండి పొగ మంచు కమ్ముకోవడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బం దులు ఎదు ర్కొన్నారు. జనం నిద్రలేచి వారి రోజువారి పనుల్లో నిమగ్న మయ్యే పరిస్థితిలో ఎటు చూసినా పొగ మంచు కమ్మేసింది.పొగ మంచులో ఏమీ కనిపించక ప్రజలు నానా అవస్థలు పడ్డారు. వేరే ప్రాంతాలకు, పంట పొలాల వద్దకు, ఉద్యోగరీత్యా ఉదయము వాహనాల్లో వెళ్లేవారు దారి కనిపించక పొగ మంచు కమ్మేయడంతో బాటసారులు ఇబ్బందులు ఎదుర్కోక తప్పలేదు. గత రెండు రోజుల నుండి ఉదయము లేవగానే పొగ మంచుతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## స్వచ్ఛంద సంస్థ అధ్వర్యంలో కాలేజ్ బ్యాగ్ ల పంపిణీ

**సూర్య మంథని**



అమెరికాకు చెందినడు గుడ్ గ్లోబల్ ఇంటర్నేషనల్ స్వచ్ఛంద సంస్థ తరఫున మంథని బాలికల జూనియర్ కళాశాలలో గురువారం కాలేజీ బ్యాగ్లను అందజేశారు. విద్యార్థి యువత అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ మంథని కి చెందిన కొల్లారపు అర్చన, ఈ స్వచ్ఛంధ సంస్థలో చీఫ్ ఫైనాన్స్ ఆఫీసర్ గా పని చేస్తున్నారన్నారు. ఎక్కడో ఉన్న వాళ్ళు తమ పుట్టిన ప్రాంతంపై మమకారంతో సేవలు చేయడం గొప్ప విషయం అన్నారు. నేటి విద్యార్థినిలు కూడ వాళ్ళను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో ఉన్నత స్థానాల్లో నిలిచి పుట్టిన, చదివిన ప్రదేశానికి సేవలు చేయాలని సూచించారు. తమ కళాశాలలో అనేక మంది పేద విద్యార్థులు చదువుతున్నారని, అలాంటి వారికి సంస్థ తరఫున సహాయ సహకారాలు అందించాలని ప్రిన్సిపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ సలీం, విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షులు కొండెల మారుతి, రామడుగు మారుతి, అధ్యాపకులు కొండమిది ఝాన్సీ, బోల్లవరం శ్రీధర్ రావు, పనకంటి శశాంక్, జగన్నతుల తిరుపతి, రావుల తిరుమల్, హనుమండ్ల నగేష్, మ్యకల శ్రీదేవి, ఎల్ ఆర్ కే రెడ్డి, మానస, కొమురయ్య, దీపరాణి, రజిత, సిబ్బంది శ్రీనివాస్, రాజయ్య, సుజాత, పద్మ, అర్జయ్య పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఎన్నికల్లో ఎగిరిన ఎర్ర జెండా

**- 6 డివిజన్ లలో ఐ.ఎన్.టి.యు.సి....... 5 డివిజన్ లలో ఎఐటియుసి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఎర్ర జెండా ఎగర వేసింది. బుధవారం రాత్రి ఎన్నికల ఫలితాలలో సింగరేణి గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ యూనియన్ నిలువగా... ఐ.ఎన్.టి.యు.సి ప్రాతినిధ్య సంఘం గా నిలిచింది. బెల్లంపల్లిలో 122 ఓట్లతో, మందమర్రి లో 467 ఓట్లతో, శ్రీరాంపూర్ లో 256 ఓట్లతో, ఆర్జీ-1 డివిజన్ లో 533 ఓట్లతో, అర్జీ -2 లో 417 ఓట్లతో కలుపుకొని 3465 ఓట్ల లీడ్ ఏఐటియుసి సాధించింది. కార్పొరేట్ లో 296 ఓట్లతో కొత్తగూడెం లో 233, మణుగూరు లో 2, ఇల్లందు లో 46, భూపాలపల్లి లో 801, అర్జీ -3 లో 104 ఓట్ల లీడ్ తో 1482 ఐ.ఎన్.టీ.యు.సి సాధించింది. సింగరేణి లో 13 సంస్థలు పోటీ పడగా 39773 మంది ఓటర్లు ఉండగా 37451 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో ఏఐటియుసి కి 16177 మంది, ఐఎన్టియుసి కి 14178 మంది ఓట్లు వేయగా, 1999 ఓట్లు అదనంగా సాధించిన ఏఐటియుసి యూనియన్ గుర్తింపు సంఘం గా నిలిచింది. 10 సంవత్సరాల తర్వాత ఎర్ర జెండా ఏఐటియుసి యూనియన్ కి అవకాశం లభించింది. కాగా ఎన్నికల్లో సి.ఐ.టి.యు కి 3710 మంది ఓట్లు వేశారు. టి.బి.జి.కే.ఎస్ 1298 ఓట్లు సాధించారు.

## కాంగ్రెస్ పార్టీ 13లివ ఆవిర్భావ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో గురువారం రోజున మహారాష్ట్రలోని నాగపూర్ లో జరిగే కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ముత్తారం సర్పంచ్ తూ టి రజిత రఫీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు గాదం శ్రీనివాస్, బోడ రత్నాకర్, కోల విజయ్, మూగ రవీందర్, తాడవేన శంకర్, బైరి రాజు యాదవ్, లక్కం ప్రభాకర్, గుడికందుల కుమార్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ప్రజా పాలన కార్యక్రమా న్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవా లని కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటీ సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతి రెడ్డిలు అన్నారు. గురువారం మండలంలోని ఆశన్నపల్లి, అంకంపల్లి, గంగారం, ఇదిలాపూర్, చిన్నరాతుపల్లి, ఆరేపల్లి గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి పలు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ పథకాలైన మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదా రుల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని అధికారులకు సూచించారు. ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జహెద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన్ చారి, ఏఓ నాగార్జున, తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## కరినగర్ విబాగ్ హాస్టల్స్ కన్వీనర్ గా రాసురి ప్రవీణ్

**సూర్య - సుల్తానాబాద్**



ఈ నెల 26 న కరీంనగర్ లో నిర్వహించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ విభాగ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కరీంనగర్ విభాగ్ బాధ్యతలకు సంబంధించి గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గా, జిల్లా ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ గా, పెద్దపల్లి హాస్టెల్స్ కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించిన సుల్తానాబాద్ పట్టణానికి చెందిన రాసురి ప్రవీణ్ ని కరినగర్ విబాగ్ హాస్టల్స్ కన్వీనర్ గా నియామకపు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా రాసురి ప్రవీణ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కరీంనగర్ విబాగ్ హాస్టల్స్ కన్వీనర్ గా నియమించిన ఎబివిపి ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. హాస్టల్స్ సమస్యలపై విద్యార్థులకు అందుబాటులో వుంటూ విద్యారంగ సమస్యల పైన అనునిత్యం పోరాడుతానని ప్రవీణ్ అన్నారు.

## అర్జీ -3 లో స్టార్‌ని బోల్తా కొట్టించిన సూర్యుడు

**- గెలిచిన ఐఎన్టియుసి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో అతి కీలకమైన అర్జీ - 3, అడ్రియాల డివిజన్ లో ఏఐటియుసి యూనియన్ (స్టార్)ను మరొక కమ్యూ నిస్టు యూనియన్ సి.ఐ.టి.యు (ఉదయి ంచే సూర్యుడు) గుర్తింపు సంఘం ఎన్నికల్లో బోల్తా కొట్టించింది. దీంతో ఈ డివిజన్ ఐఎన్టియుసి గెలుపొందింది. ఈ డివిజన్ లో 3884 ఓట్లు ఉండగా, 3612 ఓట్లు పోలయ్యాయి. ఇందులో ఐఎన్టియుసి యూనియన్ కి 1360, ఏఐటియుసి యూనియన్ కి 1256 ఓట్లు, సి.ఐ.టి.యు యూనియన్ కి 656 ఓట్లు, హెచ్.ఎం.ఎస్ కి 205 ఓట్లు, టీబీజీకేఎస్ యూనియన్ కి 59 ఓట్లు రావడం జరిగింది. ఏఐటియుసి యూనియన్ ఓటమికి పరోక్షంగా సిఐటియు యూనియన్ నిలిచిందని పలువురు చర్చించుకుంటున్నారు.

## ఉద్యమకారులకు అన్ని విధాల అండగా ఉంటాం

**సూర్య ఓదెల**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం తొలి, మల్లీ దశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా 250 గజాల ఇంటి స్థలాన్ని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో, ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉద్యమకారుల నుండి ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తులు స్వీకరిస్తున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నవారు. మీయొక్క పేపర్ కటింగ్ లేదా ఉద్యమ సమయంలో పాల్గొన్న ఫోటోలు, ఎఫ్ఐఆర్ కాపీలు ఫారంకు జతపరిచి గ్రామాల్లో లేదా పట్టణంలోని వార్డుల్లో అధికారుల దగ్గరికి వెళ్లి అందజేయవలసినదిగా తెలిపారు. గత కొన్ని సంవత్సరం నుండి తెలంగాణ ఉద్యమాకారుల సంక్షేమం కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేసిన ఉద్యమానికి ఫలితం దక్కటం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఉద్యమకారులకు ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అమలు చేసే ల చూస్తామని, అన్ని విధాల అండగా ఉంటామని ఆయన తెలిపారు.

## సింగరేణిలో పాపం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో నిన్నటి వరకు వెలుగు వెలిగిన బిఆర్ఎస్ అనుబంధ సంస్థ యూనియన్ టిబిజికెఎస్ యూనియన్ పరిస్థితి అధ్వానంగా మారింది. ఎన్ని కల్లో నిలబడి ఆఖరిలో చేతులెత్తేయడం తో వారికి ఓట్లు వేసే కార్మిక వర్గం కనుమరుగయింది. పలు మార్లు ఎన్నికల్లో నిలబడి విజయం సాధించిన టిబిజికెఎస్ ఈసారి వేరే యూనియన్ కు ఓట్లు వేసే పరిస్థితి నెలకొంది. సింగరేణిలో కార్పొరేటర్ 33 ఓట్లు, కొత్తగూడెంలో 36, ఇల్లందులో 1, మణుగూరులో 728, అర్జీ -1 లో 37, అర్జీ -2లో 47, అర్జీ -3 లో 59, భూపాలపల్లి లో 57, బెల్లంపల్లి లో 3, మందమర్రి లో 81, శ్రీరాంపూర్ లో 216 తో మొత్తం 1298 ఓట్ల తో 3.47% ఓట్లు సాధించారు.

# భారతదేశం కోసం పోరాడిన చరిత్ర కాంగ్రెస్‌ది

## -రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**



భారత జాతీయ కాంగ్రెస్ చాలా వినయపూర్వకంగా 1885లో ప్రారంభమైనప్పటికీ, అది క్రమంగా శక్తివంతమైన సంస్థగా అభివృద్ధి చెంది దాని పుట్టుకతో, భారతదేశ విముక్తి కోసం సంఘటిత పద్ధతిలో పోరాటం ప్రారంభమైందని భారతదేశ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో కాంగ్రెస్ పార్టీ పాత్రను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ గుర్తు చేశారు. ఈ మేరకు గురువారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మీ నగర్ లోని ని రీగల్ షూ మార్ట్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరై కార్పోరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ తో కలిసి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ రంగాలకు చెందిన భారతదేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలకు కాంగ్రెస్ ప్రాతినిధ్యం కల్పించిందని, జాతీయ కాంగ్రెస్ వారి ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి ప్రయత్నించిందని చెప్పుకొచ్చారు. నేషనల్ కాంగ్రెస్ పతాకం క్రింద అహింసా ఉద్యమం ప్రారంభించడం ద్వారా భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి లభించిందని వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాలలో సంక్షేమ, అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచే స్తుందని, కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం రోజున ఎన్నికల సమయంలో తమ పార్టీ ప్రకటించిన అభయహస్తం గ్యారంటీ పథకాలకు దరఖాస్తులను తీసుకోవడం జరుగుతున్నదని, ఇటువంటి సదవకాశాన్ని అర్హులైన ప్రతీ పేద కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లో తీసుకువెళ్ళడానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఇంకా. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, నాయకులు పెద్దెల్లి ప్రకాష్, గట్ల రమేష్, కార్పొరేటర్ ఎండీ.ముస్తఫా, నాయకులు చుక్కల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, ధూళికట్ట సతీష్, కళ్యాణి సింహాచలం, బొమ్మక రాజేష్ తదితరులతోపాటు కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధం సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

**- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**



కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బిఆర్ఎస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జరిగిన ఆరు గ్యారెంటీల కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్ర మంలో ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజలందరూ ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఆరు గ్యారంటీలలో అర్హులైన వారందరినీ గుర్తించి దరఖాస్తు చేసుకునేలా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా మహిళలందరు ఈ గ్యారం టీలకు తప్పక దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అదే విధంగా దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇచ్చిన రసీదును జాగ్రత్తపరచుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునేవారు జాగ్రత్తగా ఫామ్ నింపాలన్నారు. అధికారులు కూడా అభ్యర్థులు నింపే దరఖాస్తును ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ఏవైనా తప్పులు ఉంటే సరిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాణి సురేందర్ రెడ్డి, సర్పంచ్ నేరెళ్ల మహేందర్, తహశీల్దార్ విజయ్ కుమార్ తో పాటు అధికారులు ఉన్నారు.

## జనవరి 31 లోగా పాలిటెక్నిక్ బ్రిడ్జ్ కోర్స్ లో చేరాలి

**- ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ.నర్సింహా చారి**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఐ.టి.ఐ. లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కొరకు బ్రిడ్జ్ కోర్స్ చేయడానికి ఆసక్తి గల విద్యార్థిని, విద్యార్థులు జనవరి 31 లోగా చేరాలని ఐటిఐ ప్రిన్సిపాల్ ఏ. నర్సింహాచారి గురువారం తెలిపారు. 60 శాతం మార్కులతో ఐటిఐ రెండు సంవత్సరాల కోర్సు పూర్తి చేసినవిద్యార్థులు పాలిటెక్నిక్ ద్వితీయ సంవత్సరం నందు ప్రవేశం కొరకు బ్రిడ్జ్ కోర్స్ పూర్తి చేయాల్సి ఉంటుందని, బ్రిడ్జి కోర్సు చేయుటకు ఆసక్తి, అర్హత గల ఐటిఐ ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు జనవరి 31 లోగా చేరాలని, బ్రిడ్జ్ కోర్సులో సీట్ల కేటాయింపు మెరిట్ ప్రకారం ఐటిఐ మార్కుల ప్రాతిపదికన జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం బాబాయి చేరువు తండా గ్రామపంచాయతీలో ఈరోజు ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభిం చడం జరిగింది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకానికి గ్రామంలో ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ఎంపీపి భూల సంతోష్ నాయక్ ,స్థానిక సర్పంచ్ భూక్యా లక్ష్మి,ఎంపిటిసిలా ఫోరం అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్, ఉపసర్పంచ్ రాములు, అధికారులు మండల తహసీల్దార్ ,అన్ని శాఖలా అధికారులు, నాయకులు సంతోష్ నాయక్, రాజు గజన్ లాల్ ,వార్డ్ సభ్యులు ,గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య- కథలాపూర్**



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు గురు వారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వందల సంవత్సరాల ఆంగ్లేయుల పాలన నుండి దేశాన్ని విముక్తి చేసిన రోజే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. కూడు,గూడు, గుడ్డ నినాదంతో పేదలకు అండగా నిలిచి అధికారం లోకి వచ్చిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజే ఆరు గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకువచ్చిందని అన్నారు. అంతకుముందు పార్టీ జెండాను ఆవిష్కరించి కేకును కట్ చేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయతి నాగరాజు, బైర దేవ్ యాదవ్,వేగ్యారపు శ్రీహరి, గోపిది ధనంజయ రెడ్డి, కళ్లేద గంగాధర్, పులి హరి ప్రసాద్, పంబాల శంకర్,వెలిచాలా సత్యనారాయణ,న్యావనంది శేఖర్, ఆకుల సంతోష్, పూండ్ర నారాయణ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేశవపట్నం, మొలంగూర్ లో మొత్తం 1179 ప్రజా పాలన దరఖాస్తులు

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం మొలంగూర్, కేశవపట్నంలో ప్రభుత్వం గురువారం నిర్వహించిన ప్రజా పాలనలో మొలం గూర్‌లో 351 అప్లికేషన్ రాగా, కేశవ పట్నం లో 828 అప్లికేషన్స్ వచ్చినట్లు ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. ప్రజా పాలనలో మొత్తం 1179 అప్లికేషన్ వచ్చినట్లు పేర్కొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి.

**- జగిత్యాల ఆర్డిఓ నరసింహమూర్తి**

**సూర్య,రాయికల్**



ప్రజా పలన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జగిత్యాల ఆర్డిఓ నరసింహమూర్తి సంబంధిత అధికారులకు సూచించారు. రాయికల్ మున్సింల్ లోని 1వ, 5వ, 9వ వార్డులలో ప్రజా పాలన కార్యక్రమం లో ప్రజల నుండి 5 గ్యారెంటీలపై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంను మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా ఆయా వార్డులలో ప్రత్యేక సభలు నిర్వహించి,సీఎం సందేశం ను అధికారుల్ను చదివి వినిపించారు.ఈ సందర్భంగా మహాలక్ష్మి,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి, చేయూత కార్యక్రమాల పై అవగాహన కల్పించి, ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని జగిత్యాల ఆర్డిఓ నరసింహమూర్తి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పిస్తూ, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. రాయికల్ మున్సిపల్ 1వ వార్డ్ లో 300,5వ వార్డ్‌లో 221,9వ వార్డ్ లో 144 దరఖాస్తులు వచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో చైర్మన్ మోర హన్మాండ్లు, వైస్ చైర్మన్ గంద్ర రమా దేవి,కౌన్సిలర్ లు మహేందర్, మ్యాకల అనురాధ,కమిషనర్ గంగుల సంతోష్ కుమార్, తహసిల్దార్ ఎమ్.ఏ. ఖయ్యూం, మేనేజర్ వెంకటి, వార్డు అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య మల్యాల**



ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీ కోట శ్రీకాంత్ అన్నారు ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు పథకాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రజాపాలన కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు కీలక పాత్ర వహించి ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అవగాహన కల్పిస్తూ కార్యక్రమాన్ని విజయవంత చేయాలని కోరారు

## జనవరి 2న సదరం స్లాట్ బుకింగ్

**.సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం జనవరి 2న మంగళవారం ఉదయం 11-35 గంటల నుండి మీ- సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి. శ్రీధర్ తెలిపారు. క్రొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కాలిక సదరం సర్టిఫికేట్ ఉన్నవారు రెన్యువల్ కొరకు దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్నవారు జనవరి 4, 25 తేదీలలో నిర్వహించు క్యాంప్ స్లాట్ ల కొరకు, దృష్టి లోపం ఉన్నవారు జనవరి 11 నాటి స్లాట్ కొరకు, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు జనవరి 18వ తేదీ స్లాట్ కొరకు, వినికిడి లోపం గలవారు జనవరి 25 నాటి స్లాట్ నమోదు కొరకు జనవరి 2న ఉదయం 11-35 గంటల నుండి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంపులకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రసీదుతో పాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్ట్ లను తీసుకొని రావాలని తెలిపారు.

## మూడు గ్రామాల్లో ఐదు గ్యారంటీలకు 2663 దరఖాస్తులు

**సూర్య - కథలాపూర్**



ఐదు గ్యారంటీల పథకం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం గురువారం నిర్వహించిన గ్రామ సభల్లో ప్రజల నుండి 2663 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. మండంలోని సిరికొండలో 1044, కథలాపూర్ లో 824, తాండ్రియాల లో 795 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఒకే దరఖాస్తు ఫాంలో మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాలకు సంబందించిన అర్హులు దరఖాస్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులు తాహసిల్దార్ ముంతాజ్ బుద్దిన్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్, ఎవో యోగిత, ఏ ఈ ఆర్ డబ్ల్యు ఎస్ చంద్రశేఖర్, సర్పంచులు గాండ్ల వీణ- స్వామి, కంటే నీరజ - సత్యనారాయణ, గడీల గంగ ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ప్రారంభమైన ప్రజాపాలన

**- కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి**

**సూర్య కోనరావుపేట**



ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణరాఘవ రెడ్డి అన్నారు. గురువారం కోనరావుపేట మండలంలోని కొలనూరులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామపంచాయతీ వద్ద 5 కౌంటర్లు ఏర్పాటు చేసి లబ్ధిదారులనుండి దరఖాస్తులు స్వీకరించారు. మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలతో పాటు రేషన్ కార్డులు, ఇతర అవసరాల కోసం కూడా ప్రజలు వినతిపత్రాలు, ఫిర్యాదులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రజలెవరు ఇబ్బంది పడవద్దని, ఈరోజు నుండి జనవరి 6 వరకు దరఖాస్తులు స్వీకరణ ఉంటుందని ,ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ ప్రకారం ప్రజలు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. అదే రోజు వీలుకాకపోయినా కూడా అట్టి గ్రామ పంచాయితీ కార్యదర్శి కి అందజేయవచ్చును.గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిందని పేర్కొన్నారు. గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిందన్నారు. అలాగే ఈ ప్రభుత్వం కూడా మరింత అభివృద్ధి చేయాలనీ ఆశిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య గౌడ్,తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, మండల ప్రత్యేక అధికారి కొండలరావు, మండల విధ్యాధికారి దూస రఘుపతి, ఎస్సై ఆంజనేయులు, సర్పంచ్ యమున మహేష్, ఎంపీటీసీ ప్రవీణ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

**సూర్య మల్యాల**



కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావదినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం మల్యాల మండల కేంద్రం బ్లాక్ చౌరస్తా సోనియాగాంధీ గుడి వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పార్టీజెండా ఆవిష్కరించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి కాంగ్రెస్ నాయకులు వెల్మలక్ష్మారెడ్డి మారంపల్లి గంగాధర్ శ్రీకోటి శ్రీకాంత్ తాళ్ల హరినాథ్ కోలకాని మారుతి జలంధర్ రవి సాయి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



పేదల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్స వ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే, రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ పార్టీ జెండాను ఎగురవే శారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భారత జాతీయ కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకు లకు శు భాకాంక్షలు తెలిపారు. 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుం దన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుం బాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారన్న ఆయన ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక శక్తి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు.కాంగ్రెస్ పార్టీ 139 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు, పార్టీలోని నాయకులు,కార్యకర్తలే కారణమన్నారు .తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చి అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్,మాజీ జిల్లా అధ్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, పార్టీ ప్రచార కమిటీ సభ్యులు సంగీతం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం నరసయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు కామిని వనిత,పట్టణ మహిళా అధ్యక్షురాలు వెలుమల స్వరూప, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామల పావని,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మడపు శ్రీదేవి, జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కాజా, మున్సిపల్ కౌన్సిలర్ ఆకునూరి బాలరాజు, మ్యాన ప్రసాద్, గోలి వెంకటరమణ, అడ్డగట్ల శంకర్, అన్నదాస్ భాను, మహమ్మద్ అహ్మద్, సామల దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యాన్ని పెంపొందిస్తాయి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో మా ర్తాండరావు స్మారక క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా చొప్పదండి ఎమ్మె ల్యే మేడిపల్లి సత్యం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉన్నత స్థానంలో ఉంటారని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు దేహ దారుఢ్యాన్ని పెంపొందిస్తాయి అన్నారు. గెలుపు ఓటమి సహజమని ఓడిపోయిన వారు బాధపడకుండా ముందడుగు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచులు గుంటీ లతాశ్రీ, జోగినపల్లి ప్రేమ్ సాగర్ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, మార్తాండ రావు ట్రస్టు చైర్మన్ చెన్నాడి రాజ్యలక్ష్మి, మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు, ఎంపీటీసీ సంభ బుచ్చమ్మ,విద్యార్థిని విద్యార్థులు నాయకులు ఉన్నారు.

## కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- జెడ్పీ చైర్ పర్సన్ అరుణ రాఘువరెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కరోనా విజృంభిస్తున్న నేపథ్యంలో ఆసు పత్రి వైద్యులు,సిబ్బంది అప్రమ త్తంగా ఉండాలని జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి పిలుపునిచ్చారు. సిరిసిల్ల ఏరియా ఆసుపత్రి సమావేశం జడ్పీ చైర్మన్ అరుణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి లో నెలకొన్న పలు సమస్యల్ని అరుణ దృష్టికి తీసుకువచ్చారు. తక్షణ చర్యల అమలుపై సమావేశం ఆదేశాలు జారి చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్మన్ అరుణ మాట్లాడుతూ ప్రధాన ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాకే ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందని,ప్రసవాలు ఎక్కువగా జరుగుతున్నా యని అన్నారు.గత ప్రభుత్వ విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని,కాంగ్రెస్ ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపాలని కోరారు. ఆసుపత్రిలో స్టాఫ్ పెంపు కోసం కృషి చేస్తానన్నారు. రోజు రోజుకు కరోనా కేసుల సంఖ్య పెరుగుతున్న దృష్ట్యా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.కరోనాకు కావలసిన కోవిడ్ టెస్ట్ కిట్టులు, మందులు,బెడ్స్, ఆక్సిజన్ అందుబాటు లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అరుణ కోరారు.ఈ సమావేశంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ మురళీధర్ రావు,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్,వైద్య సిబ్బంది,డాక్టర్లు పాల్గొన్నారు.

## కక్షిదారులకు రాజి మార్గమే..రాజమార్గమం

**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత**

**సూర్య సిరిసిల్ల టౌన్**



కక్షిదారులకు రాజి మార్గమే.. రాజమా ర్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. ప్రేమలత అన్నారు. గురువారం జిల్లా కోర్టులో ఏర్పాటుచేసిన విలేక రుల సమావేశంలో వారు మాట్లా డుతూ ప్రజలకు సత్వర న్యాయం అందిం చేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని,ఇందులో భాగంగానే లోక్ అదాలత్ లను నిర్వహించి కేసులను పరిష్కరిస్తుందని అన్నారు. లోక్ అదాలత్‌లో కక్షిదారుల పరస్పర సమ్మతితో కేసులను పరిష్కరించాలని సూచించారు. రాజీపడదగిన క్రిమినల్, సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, కుటుంబ వివాదాలు, చెక్‌బౌన్స్, భార్యా భర్తలకు సంబంధించిన కేసులను లోక్ అదాలత లో సామరస్య పూర్వకంగా పరిష్కరించుకోవచ్చు న్నారు.రాజీ పడడం వల్ల సమయం,డబ్బు ఆదా చేసుకోవడం జరుగుతుందని,కోర్టుకు కట్టిన ఫీజులు కూడా తిరిగి చెల్లించబడతాయన్నారు. డిసెంబర్ 9న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం ఎన్నికల నేపథ్యంలో వాయిదా పడి,డిసెంబర్ 30న నిర్వహించ బడుతుందని,లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకావాలని కోరారు.ప్రజలకు సమస్యలు ఉంటే తెల్ల కాగితంపై రాసి జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందిస్తే, సమస్య పరిష్కారానికి న్యాయ సేవాధికారి సంస్థ కృషి చేస్తుందని,న్యాయవాదిని పెట్టుకోలేని స్థితిలో ఉన్న వారికి ఉచితంగా న్యాయవాదిని ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ సమావే శంలో లోక్ అదాలత్ సభ్యులు చింతూరు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**సూర్య సిరిసిల్ల టౌన్**

డబుల్ బెడ్ రూమ్ డ్రాలో ఇండ్లు వచ్చి కూడా ఇంకా కేటాయించని 112 మందికి వెంటనే శాంతినగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.గురువారం రోజున సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ డ్రాలో ఎంపికైన 112 మందికి ఇప్పటి వరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించకుండా కాలయాపన చేస్తూ ఇల్లు లేని నిరుపేదల జీవితాలతో చెలగాటమాడుతున్న అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా మున్సిపల్ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నాలుగో విడత పంపిణీ సందర్భంగా డ్రాలో వచ్చిన వాళ్లకు ఇవ్వకుండా డ్రాలో పేర్లు రాని వాళ్లకు కొత్తగా అప్లికేషన్ పెట్టుకున్న వాళ్లకి అధికారులు పాలకులకు అనుకూలంగా ఉన్న 112 మంది కొత్త వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించడం వలన ఎంపిక చేసిన వాళ్లకు లిస్టులో ప్రకటించకుండా పక్కన పెట్టడం జరిగిందని వీరందరికీ శాంతినగర్ లో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందిస్తామని చెప్పడం జరిగిందనీ, ఇప్పటికీ డ్రా తీసి 5 నెలలు అయినా ఇవ్వలేద న్నారు.ఇప్పటికైనా ఎమ్మెల్యే కేటీఆర్,కలెక్టర్, మున్సిపల్ చైర్ పర్సన్,కమిషనర్ సమస్యను పరిష్కరించేందుకు కృషిచేసి వెంటనే వీళ్ళందరికీ డబల్ బెడ్ రూమ్ అందించాలని అందించాలని అన్నారు.లేని పక్షంలో డ్రాలో ఎంపిక చేసిన 112 మందిని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శాంతినగర్ డబల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి తీసుకువెళ్లి ఉంచడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోడం రమణ,డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోండి

**- మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను నిరుపే దలకు అందించాలని ఉద్దేశం తో గురువారం నుండి ప్రజా పాలన కార్యక్రమం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో సజావుగా సాగింది. మొదటిరోజు పది వార్డులలో నిర్వహించిన ప్రజా పాలనలో దాదాపు 1159 దరఖాస్తులను స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేటి నుండి ప్రారంభించిన ప్రజా పాలన కార్యక్రమం సిరిసిల్ల పట్టణంలోని ఒకటో వార్డు నుండి 10 వార్డులలో జరిగిన ప్రజా పాలనలో లబ్ధిదారులు తమ అర్జీలను అధికారులకు సమర్పించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన అర్హుల జాబితా కోసం రూపొందించిన దరఖాస్తు ఫారాన్ని ప్రజలంతా అధికారులకు సమర్పించి రసీదు పొందారు.ఆరు గ్యారంటీలు నిరుపేదలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం నేటి నుండి పది రోజులపాటు ప్రజా పాలన పేరిట వార్డు సభలు నిర్వహిస్తున్నది.ఈరోజు ఒకటో వార్డు నుండి మొదలుకొని 10 వార్డుల వరకు సభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు.మూడో వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా ప్రజాపాలనలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.

## బైక్ అదుపుతప్పి రైతు మృతి

**సూర్య కోనరావుపేట**



ప్రమాదవశాత్తు బైక్ అదుపుతప్పి పొలంలో పడి ఓ రైతు మృతి చెందిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండ లం కొండాపూర్‌లో గురువారం జరిగింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన పిట్టల రమేష్ (42) వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు.తన పొలంలో వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా కొండాపూర్ స్టేజి సమీపంలో బైక్ అదుపుతప్పి పొలంలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలిం చారు. మృతునికి భార్య రేణుక, కుమారుడు శరత్, కూతురు శరణ్య ఉన్నారు. మృతుని భార్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ మల్యాల దేవయ్య కోరారు.

## కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



మున్సిపల్ పరిధిలోని పార్కులు, డివైడర్లలో పనిచేసే కార్మికులకు రావలసిన 5 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు.సిరిసిల్ల పట్టణంలోని పార్కులు, డివైడర్లు,సర్కిల్లలో శానిటేషన్, క్లీనింగ్, గ్రీనరీ, ప్లాంటేషన్ విభాగాలలో పనిచేస్తున్న దాదాపు 50 మంది కార్మికులకి రావలసిన 5 నెలల పెండింగ్ వేతనాలను చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులం దరూ నిన్నటి నుండి పనులు బంద్ చేసి సమ్మె బాట పట్టారు. గురువారం రోజున మున్సిపల్ ఆఫీస్ వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ సిరిసిల్ల మున్సిపల్ పట్టణ పరిధిలోని పార్కులు,డివైడర్లు,సర్కిల్లలో పారిశుద్ధ్య నిర్వహణ మొక్కల పెంపకానికి సంబంధించి సిరిసిల్ల మున్సిపల్ పట్టణం లోని నెహ్రూ నగర్ కు చెందిన వరలక్ష్మి సమాఖ్య ,బి.వై.నగర్ కు చెందిన చైతన్య సమాఖ్య,శ్రీ రాజరాజేశ్వర సమాఖ్య విద్యానగర్ కు చెందిన నాగదేవత సమాఖ్య సంఘాలపై మున్సిపల్ పాలకవర్గానికి సంబంధించిన కొంతమంది ప్రజా ప్రతినిధులు కాంట్రాక్ట్ తీసుకొని నెలకు కేవలం 6 వేల నుండి 7 వేల రూపాయలు మాత్రమే వేతనాలు చెల్లిస్తున్నారని అన్నారు.మున్సిపల్ నుండి బిల్లులు రావడం లేదనే కారణంతో ఆరు నెలల నుండి వీరికి జీతాలను చెల్లించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికే అతి తక్కువ వేతనాలు చెల్లిస్తూ కూడా ఇచ్చే జీతాలను కూడా సరిగా ఇవ్వకుండా పెండింగ్ లో పెడితే వీరు కుటుంబాలను ఏరకంగా పోషించుకుంటారని ప్రశ్నించారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని లేకుంటే సమ్మెను ఉధృతం చేస్తామని రమణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, శారద, ఇందిరా, అనసూర్య, లక్ష్మి, ఎల్లవ్వ, శ్రీకాంత్, కళ్యాణ్, కనకవ్వ, వంశీ, ప్రియాంక, మనేమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతాం

## - ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యలు హాస్యాస్పదం - పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

## - జగిత్యాలలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరైయ్యారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కో, అనంతరం ప్రాణాలు అర్పించిన ఘనత కాంగ్రెస్ నాయకులదని, దేశ సమగ్రతను కాపాడేందుకు ఇందిరా గాంధీ ఖలిస్తాన్ ఉగ్రవాదుల ను ఏరివేతకు వెనకాడలేదన్నారు. ప్రపంచ శాంతి కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత రాజీవ్ గాంధీ దని, విద్యార్థులు, నిరుద్యోగ యువత బలిదానాలకు ముగింపు పలుకాలని, సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యల పై మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల సంఘం కు గౌరవాధ్యక్షురాలు ఎన్నికల్లో పోటీ చేసే స్థానం కోల్పోయారని, గుర్తింపు కూడా రద్దు అయిందని అధికారం ఉందని వ్యవహరిస్తే ప్రజలు చూస్తూ ఊరుకోరని జీవన్ రెడ్డి హెచ్చరించారు. ఆరు గ్యారంటీల అమలుపై ఎమ్మెల్సీ కవిత అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదనీ, అమలు చేసి తీరుతామన్నారు. పదేళ్ల కాలంలో అక్కరకు రాని ప్రాజెక్టుల పేరుతో వేలకోట్ల రూపాయలను వృధా చేసి కనీసం చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించ లేకపోయిన ఎమ్మెల్సీ కవిత బతుకమ్మ ఆడితే నే హిందూ మతం పై గౌరవం వచ్చిందని ప్రచారం చేసుకోవడం హాస్యాస్పదం అన్నారు. పదేళ్ల కాలంలో కెసిఆర్ తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చి నియంతృత్వ ధోరణి తో పాలన సాగించి రాష్ట్రాన్ని 60 వేల కోట్ల నుండి 6 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా మార్చారని తీవ్రంగా విమర్శించారు. కెసిఆర్ నియంతృత్వ పాలనకు ముగింపు పలకాలని ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని, కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో 100 రోజుల్లో అమలు చేసేలా చర్యలు చేపడుతున్నామన్నారు. సోనియా గాంధీ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని 48 గంటల్లో మహిళలకు ఆర్థిక సౌలభ్యం కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కల్పించామని, విద్యార్థులకు, ఉపాధి పొందే ఆడబిడ్డల కు ఉచిత రవాణా సౌకర్యం తో ఆత్మ స్థైర్యం కల్పించామని జీవన్ రెడ్డి వెల్లడించారు. గృహ జ్యోతి, చేయూత, రైతు భరోసా, మహా లక్ష్మి పథకం ల అమలును ప్రతిపక్ష టిఆర్ఎస్ నాయకులు స్వాగతించాల్సింది పోయి లబ్ది దారుల్లో ఆందోళన కలిగించేలా చిలువలు, పలువలు గా ప్రచారం చేయడం విచారకరమని దీనిపై ప్రజలే ఆ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ప్రతి కుటుంబానికి గృహ జ్యోతి, సిలిండర్, రైతు భరోసా, మహా లక్ష్మి పథకాల కోసం లబ్ది దారులు ధరకాస్తులు చేసుకోవాలన్నారు.గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, కొండలు గుట్టలకు, రైతు బందు ఇచ్చారని, ఇకనైనా ప్రతిపక్షాలు వాస్తవాలు మాట్లాడాలని ఇతవు పలికారు. రాజకీయాలకు అతీతంగా అర్హత ప్రాతిపదికన ఇండ్ల నిర్మానం అమలు చేస్తామని, రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ గా కొనసాగిస్తామని లబ్ది దారులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రాష్ట్రాన్ని అప్పుల ఉబిలోకి నెట్టిన బిఆర్ఎస్ పార్టీ, ఎన్ టి పీ సి నుండి 4000 మెగావాట్ల విద్యుత్ పొందే అవకాశం ఉన్నా యాదాద్రి లో ఏర్పాటు చేసి 40 వేల కోట్ల అప్పుల భారం మోపారని విమర్శించారు. బిఆర్ఎస్ అధికారంలోకి రాకపోతే పెన్షన్ రద్దు అయితాయి, ఇండ్లు రద్దు అయితయ్ అని ఎన్నికల్లో ప్రచారం చేశారని దీనికి ప్రజలు సరైన గుణపాఠం చెప్పారన్నారు. బీడీ కార్మికులకు ఏవిధమైన ఆంక్షలు లేకుండా పెన్షన్ అందిస్తామని తెలిపారు. రైతులకు మద్దతు ధర ఇచ్చే విషయంలో అమలుకు కట్టుబడి ఉందని దీనిపై ఎటువంటి సందేహాలు అవసరం లేదు అన్నారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదానికి కట్టుబడిన పార్టీ అని, భిన్నత్వం లో ఏకత్వం అమలు చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని జీవన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆలోచనలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చెరవేయటం కాంగ్రెస్ పార్టీ నాయకుల బాధ్యతని, బియ్యం రీసైక్లింగ్ అదుపు చేసి, నాణ్యమైన బియ్యం అందేసెందుకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ లతో పాటు మేనిఫెస్టో లోని అన్ని అంశాలు అమలు చేస్తామని, అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టు బడిన పార్టీ అన్నారు. ఎన్నికలు వస్తేనే టిఆర్ఎస్ నాయకులకు ముస్లిం లు కావాలనీ వారి హక్కుల రక్షణకు మాట్లాడరు అని విమర్శించారు. మన మతం తో ప్రేమించడం తో పాటు ఇతర మతాలను గౌరవించాలి అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు.





# ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## - రైతు బందు పై అపోహ వద్దు మేడిపల్లి సత్యం అన్నారు

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం ప్రజల వద్దకే వెళ్లి ప్రజా పాలన కార్యక్రమం చేపట్టి 6 గ్యారంటీ ల అమలుకు శ్రీకారం చుట్టిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో నియోజక వర్గం లోని ప్రతి గ్రామ పంచాయతీలో ప్రజా పాలన సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామనీ తెలిపారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని అన్నారు. ఆనివార్య కారణాల వలన ఈ రోజు దరఖాస్తు ఇవ్వలేని వారు ఈ నెల 6 వ లోగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో అందజేయవచ్చునని తెలిపారు.95 శాతం ప్రజలకు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా లబ్ది చేకూరుతుందన్నారు. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే వాటి పరిష్కారం కృషి చేస్తామని చెప్పారు. ప్రజలు నమ్మకంతో మాకు అవకాశం ఇచ్చారనీ ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటామని, ప్రభుత్వానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించాలనీ కోరారు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ఆరోగ్య శ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు హామీని నెరవేర్చామని చెప్పారు.100 రోజుల్లో అర్హులకు 6 గ్యారంటీ లు అమలు చేస్తామన్నారు.అనంతరం కొరెం,బూరుగుపల్లి లోని ప్రజా పాలన కార్యక్రమం లో పాల్గొన్నారు. అంతకుముందు సీఎం సందేశాన్ని జడ్పీ సీఈవో గౌతంరెడ్డి చదివి వినిపించారు ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మొదటిసారి బోయినపల్లి మండల కేంద్రానికి రావడంతో జడ్పీ సీఈఓ తో పాటు ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి కార్యదర్శి రాజు సులోచన పలువురు పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం బోయిన్పల్లి కరీంనగర్ బస్సును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పర్లపల్లి వేణుగోపాల్, సర్పంచ్ గుంటి లతాశ్రీ, ఎంపీడీవో నల్ల రాజేందర్ రెడ్డి, తహసిల్దార్ పుష్పలత, ఎంపీటీసీ సంభబుచ్చమ్మ తదితరులు ఉన్నారు.



# ప్రజల వద్దకు పాలన అందించడమే ప్రజా పాలన లక్ష్యం

## - ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

**సూర్య - సుల్తానాబాద్**



ప్రజల వద్దకు పాలనను అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన రూపకల్పన చేసిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం మండలం లోని మియాపూర్ గ్రామంలో ప్రజాపాలన గ్రామ సభను అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమ ఉద్దేశాన్ని, ముఖ్యమంత్రి ప్రజలకు పంపిన సందేశాన్ని సంబంధిత అధికారులు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమం కింద మహాలక్ష్మి, రైతు భరోసా, గృహ జ్యోతి, చేయూత, ఇందిరమ్మ ఇండ్ల పథకాల కింద దరఖాస్తులను ప్రజాపాలన కార్యక్రమంలో ఈ నెల 6 వరకు సమర్పించాలని ఎమ్మెల్యే తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి బాధ్యతాయుతంగా గ్యారంటీ పథకాలు అందజేస్తామని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని అన్నారు. 6 గ్యారెంటీలలో ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను కూడా త్వరలోనే అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### కమిషనరేట్ పోలీసులు పారదర్శకంగా ,

# నిష్పక్షపాతంగా సేవలందించుటకు పని చేస్తున్నారు

## - కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మహంతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కమిషనరేట్ పోలీసులు ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ పారదర్శకంగా , నిష్పక్షపాతంగా సేవలందించుటకు అనుక్షణం పనిచేస్తున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి తెలిపారు.గురు వారం పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన వార్షిక నేర నివేదిక -2023 విడుదల చేసిన సంధర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2022 సంవత్సరంలో కమిషనరేట్ వ్యాప్తంగా 4769 కేసులు నమోదు కాగా 2023 లో 5908 కేసులు నమోదు చేసామని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో అన్ని శాఖల సమన్వయంతో అసెంబ్లీ ఎన్నికల బందోబస్త్ నిర్వహించాము. అసెంబ్లీ ఎన్నికల నేపద్యంలో జిల్లా సరిహద్దులలో 05 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి తనిఖీలు చేయడం జరిగినది. ఎన్నికల సమయంలో 4.4 కోట్ల నగదు, 1.89 లక్షల విలువ గంజాయి, 19.11 లక్షల విలువైన 2641 లీటర్ల మద్యం, 8.59 లక్షల విలువైన ఆభరణాలు, 2.38 లక్షల విలువైన



పరికరాలు సీజ్ చేశాం. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు గాను 185 కేసులు నమోదు చేసినామని తెలిపారు.2022 సంవత్సరం లో 621 రోడ్డు ప్రమాదాలు సంభవించగా అందులో 214 మంది మరణించారు. 587 మందికి గాయాలయినవి. 2023 వ సంవత్సరం లో 653 రోడ్డు ప్రమాదాలు సంభవించగా అందులో 202 మంది మరణించగా 612 మందికి గాయాలం యనవి.రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ఈ సంవత్సరం ఇప్పటివరకు 3,52,013 %వీఎ% యాక్ట్ వయలేషన్ కేసులు నమోదు చేయగా అందులో 5,092 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసామని తెలిపారు.ఈ సంవత్సరం కమిషనరేట్ వ్యాప్తంగా 2,025 సీసీ కెమెరాలు నేనుసైతం కార్యక్రమం ద్వారా, 25 సీసీ కెమెరాలు కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసామని తెలిపారు. వీటితో కలిపి మొత్తం కమిషనరేట్ పరిధిలో ఇప్పటివరకు 15,138 సీసీ కెమెరాలు నేనుసైతం కార్యక్రమం ద్వారా , 3,553 సీసీ కెమెరాలు కమ్యూనిటీ కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.కమిషనరేట్ వ్యాప్తంగా ఉత్పన్నమయ్యే శాంతి భద్రతల సమస్యలను త్వరితగతిన సంఘటన స్థలానికి చేరుకుని నివారించుటకు ఒక ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ఎనిమిది మంది ఎస్సైలతో కలిపి 80 మంది సిబ్బందితో స్పెషల్ యాక్షన్ టీములను ఏర్పాటు చేసామన్నారు. శాంతి భద్రతల సమస్యలు ఎదురైనపుడు అల్లరి మూకలను చెదరగొట్టడం, అవసరమైతే లాఠీఛార్జ్ చేయటం, తనిఖీలు చేసే సమయంలో తప్పించుకుపోయే వాహనాలను వెంబడించి, అడ్డగించి, క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఉల్లంఘనకు పాల్పడితే తగు చర్యలు తీసుకోవటం , ఆకస్మిక దాడులు, వాహన తనిఖీలు, మెరుపు దాడులు, కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్, కమిషనరేట్ పరిధిలో జరిగే అక్రమ రవాణాలు, అసాంఘీక కార్యకలాపాలు అరికట్టుటకు వీరికి తగిన శిక్షణ అందించామని అన్నారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి చేసిన బీజేపి నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ పక్షాన కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అమరవీరుల తెలంగాణ స్థూపం దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం చేయడమైనది. ఈ సందర్భంగా నేత న్యాయవాది, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి దుర్గం మారుతి మాట్లాడుతూ కరీంనగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ లో అవినీతి రాజ్యమేలుతుందని అన్నారు. ఇక్కడ దీర్ఘకాలికంగా అధికారులు ట్రాన్సుర్ లేకుండా స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నట్లుగా ఒకే దగ్గర ఉండడం చేత కాంటాక్ట్స్ తో సాహిత్యం ఏర్పడి ప్రజాసమను పక్కకు పెట్టి కేవలం ధనార్జన ధ్యేయంగా అధికారులు పనిచేయడం సరైనటువంటి పద్ధతి కాదన్నారు. అధికారులు కమిషన్ల కొరకు కాంటాక్ట్ల తో కుమ్మెపోయి ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో అవినీతి అర్జునులుతుందని, అనేక ప్రజా సమస్యలు కొట్టుమిట్టాడుతున్న ఇప్పుడు ప్రస్తుతం ఉన్న పాలకమండలికి చీమకుట్టినట్టు కూడా లేదు అన్నారు.ఇక్కడ కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న అధికారులను గుర్తించి వెంటనే వారిని ట్రాన్సుర్ చేయాలని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి భారతీయ జనతా పార్టీ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అలాగే కరీంనగర్ మున్సిపల్ లో జరుగుతున్నటువంటి అవినీతి అక్రమాల పైన పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడింది అధికారులైనా, కాంట్రాక్టర్స్ అయినా ప్రజాప్రతినిధులైన విచారణ అనంతరం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిజెపి తరపున కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో నాతోపాటు మిరియాల కార్ ఆనంద్, తాడూరి బ్రహ్మం, బాసం కుమార్, జితేందర్ రెడ్డి, సంజీత్ సింగ్, ఎన్ కుమార్, జేడీ భగవాన్, బొంగోని శ్రీనివాస్, కామారపు నరహరి, బండారి రాజలింగు, గౌడ్,వెంకటేశ్వర్లు, రమేష్, శేఖర్, దుర్గం మోహన్, గోలే రాజు తదితర వందమంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు

**సూర్య జమ్మికుంట**



కాంగ్రెస్ పార్టీ 138వ అవిర్భవ దినోత్సవ సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్ ఆద్వర్యంలో గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సీనియర్ సిటిజన్స్ కు శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గూడెపు సారంగపాణి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సాయిని రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బారత దేశ లోని బడుగు, బలహీన వర్గాల కోసం మహాత్మా గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ లాంటి మహనీయులు ఎన్నో బృహత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి దేశ ప్రజలు, దేశం సుభిక్షంగా ఉండాలని చూశారని అన్నారు మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాకముందు సోనియా గాంధీ హామీ ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలను ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నట్లు తెలిపారు 6 గ్యారంటీల పథకాలను అమలులోకి తీసుకురావడానికి లబ్ధిదారుల నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని ఈ పథకాల ద్వారా ప్రతి ఇంటికి న్యాయం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఒబిసి సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, రాష్ట్ర ఫిషర్ మెన్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి పింగళి రాకేశ్, పూరెళ్ళ రాకేశ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ యం డి.సలీం , పోతిరెడ్డి మల్లయ్య, పర్లపెల్లి నాగరాజు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంక్ నూతన భవనాన్నీ ప్రారంభించిన జనరల్ మేనేజర్ రమేష్

**సూర్య, శంకరపట్నం**



మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మెయిన్ రోడ్ పక్కన మార్చిన మేనేజర్ నాగేంద్ర నూతన భవనానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో టిజిబి జనరల్ మేనేజర్ దేవరకొండ రమేష్, కరీంనగర్ ఆర్ఎం ప్రభుదాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిజిబి జనరల్ మేనేజర్ రమేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 427 బ్రాంచీలతో ఖాతాదారులకు సేవలు అందిస్తున్నామని అన్నారు. టీజీబీ సేవలు డిపాజిట్ 1700 కోట్లు, అడ్వాన్స్ 1700 కోట్లతో ఉమ్మడి కరీంనగర్ రీజన్ లో విస్తరించిందన్నారు. తెలంగాణలో 28 వేల కోట్ల టర్నోవర్ కార్పొరేట్ బ్యాంకులకు దీటుగా సేవలు అందిస్తున్నామని తెలిపారు. 60 శాతం క్రాప్ లోన్, గ్రూప్ లోన్ కేటాయించామని, గోల్డ్ లోన్, హెూమ్ లోన్, బిజినెస్ లోన్ అందిస్తామని తెలిపారు. సెంట్రల్, స్టేట్ ఎస్.బి.ఐ స్కీములు కూడా టిజిపి లో అందిస్తున్నామన్నారు. మహిళలకు ఇంట్లో చిరు వ్యాపారులకు పర్సనల్ లోన్ గా 25 వేలకు అందిస్తున్నామని తెలిపారు. బిజినెస్ లోన్ కు భూమి, ఇల్లు తాకట్టు పెట్టేవారని గుర్తు చేశారు. డిజిపి ఖాతాదారులకు బిజినెస్ లోన్ క్రెడిట్ క్యాబిన్ లేకుండా 5 - 50 లక్షల వరకు అందిస్తున్నామన్నారు. శంకరపట్నం మండలంలో 2014లో టీజీపీ ప్రారంభించి 10 ఏళ్ల కాలంలో 45 వేల కోట్లతో ఖాతాదారుల సహకారంతో బిజినెస్ విస్తరించిందన్నారు. టీజీబీతో బంగారంపై తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తామని, వ్యాపారులు టీజీపీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ మేనేజర్ భవ్య శ్రీ, అకౌంటెంట్ రేణుక, నరేందర్, ఖాతాదారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపాలి

**సూర్య, హుజురాబాద్**



చదువుకునే విద్యార్థుల కోసం ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సులు నడపాలని ఏబివిపి జిల్లా కన్వీనర్ పూసల విష్ణు కోరారు. గురువారం హుజురాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్ పి. అర్పితకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలకు ప్రభుత్వం ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల చదువుకునే విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా బస్సు లు దొరకక అనేక సమస్యలు ఎదురుకుంటున్నారని అన్నారు. బస్సులు సమయానికి రాక కళాశాల లకు వెళ్లే విద్యార్థులు ఇబ్బంది పడ్తున్నారనీ అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం వల్ల బస్సుల్లో సామర్థ్యానికి మించి ప్రయాణికులు ప్రయాణం చేస్తున్నారని, దీని వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నదని, ప్రయాణికుల ప్రాణాలు దృష్టిలో ఉంచుకొని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల కళాశాల సమయం దృష్టిలో పెట్టుకొని సరైన సమయానికి బస్సులు నడపాలని వారు కోరారు. అదే విదంగా సామర్థ్యానికి మించిన ప్రయాణం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున బస్సుల సంఖ్య పెంచాలని లేదా విద్యార్థులకి ప్రత్యేక బస్సులు నడపాలని, లేని యెడల రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అజయ్ కుమార్, ఆరిఫ్, రాజు, సచిన్, వరుణ్, అభినయ్, చిన్ను, అమిర్ పాల్గొన్నారు.

## రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ ఉద్యాన విశ్వవిద్యాలయం , రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రంలో ఆధ్వర్యంలో మల్లారెడ్డి యూనివర్సిటీ బీఎస్సీ వ్యవసాయం చదువుతున ఏడుగురు విద్యార్థులు రైతులకు సేంద్రియ వ్యవసాయం పై అవగాహన కల్పించారు. గ్రామీణ వ్యవసాయ పని అనుభవం కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రియ వ్యవసాయం గురించి, ఎలాంటి పద్ధతులు పాటించాలని వివరించారు. దీనిలో భాగంగా రైతులకు బోర్డోక్స్ మిశ్రమం , బోర్డాక్స్ పేస్ట్ తయారీ విధానంని మరియు పంచగవ్య తయారీ విధానం, వాటి యొక్క ఉపయోగాలు, వాడే పధతిని రైతులకి వివరించారు. వ్యవసాయంలో ఉపయోగపడే స్టిక్కీ ప్యాడ్‌లు, ఫ్రూట్ ఫ్లై ట్రాప్స్, లైట్ ట్రాప్స్ గురించి కూడా అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

**సూర్య మంథని**



తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మంథని మండలంలో నిర్వహించారు. ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు మంథని మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కొండా శంకర్ ఆధ్వర్యంలో మంథని మండలంలోని నాగారం, దుబ్బపల్లి, అక్కేపల్లి, బట్టుపల్లి, గ్రామాలలో ఉదయం 8 గంటల నుండి ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ప్రజల వద్ద నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. ప్రజలనుండి మంచి స్పందన లభిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరు గ్యారెంటీ ల పథకాలతో ప్రజల కల నెరవేరుతుందని ఎంపీపీ కొండ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీనివాసరావు, సిఐ సతీష్, ఎమ్మార్వో రాజయ్య, ఎంపీడీవో రమేష్, ఏవో శ్రీకాంత్, ఎం పి ఓ ఆరిఫ్, మరియు అన్ని శాఖల అధికారులు, స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీ పథకాల దరఖాస్తులు స్వీకరణ

**సూర్య, శంకరపట్నం**



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఆరు గ్యారెంటీ పథకాల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా గురువారం తహాశీల్దార్ జోగినిపల్లి అనుపమ, ఎంపీడీవో నల్ల శ్రీవాణి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం, మొలంగూరు గ్రామాలలో స్థానిక మండల స్థాయి బృందాలతో ప్రజాపాలన కార్యక్రమం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ప్రారంభమైంది. కేశవపట్నంలో కార్యక్రమం మొదలైన కొద్దిసేపటికే 1180 కుటుంబాలకు గాను 1000 ఉచిత దరఖాస్తు ఫారాలను అధికారులు అందించారు. ఈ కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ మొదలైన కొద్ది సేపట్లోనే దరఖాస్తు ఫారాల కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దిక్కు లేక జిరాక్స్ సెంటర్ల నుండి 20 నుండి 30 రూపాయలు పెట్టి కొనుగోలు చేసినట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ పి. లక్ష్మీ కిరణ్ సందర్శించి ప్రజలకు కల్పించిన వసతులు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను తెలుసుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ సందర్శించి దరఖాస్తుల కొరతపై ఆరాదీశారు. అధికారుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా మొలంగూర్ గ్రామంలో అధికారులు నేలపై కూర్చొని దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక జడ్పిటిసి లింగంపల్లి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వివిధ శాఖాధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- జమ్మికుంట తహాశీల్దార్ రజని**

**సూర్య, జమ్మికుంట రూరల్**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జమ్మికుంట మండల తహాశీల్దార్ రజని అన్నారు. జమ్మికుంట మండలంలోని అంకుషాపూర్, బిజిగిరి షరీఫ్, గండ్రపల్లి, జగ్గయ్యపల్లి గ్రామాలలో గురువారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్టం ప్రజాపాలనలో ప్రవేశపెట్టిన అభయహస్తం పథకాలు అమలులో భాగంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ రజని మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజిరెడ్డి, తహాశీల్దార్ రజని, ఎంపిఓ సతీష్ కుమార్, స్థానిక కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మారేపల్లి బిక్షపతి, మేడిపల్లి రవీందర్, సర్పంచులు కడిపికొండ రాజిరెడ్డి, రాచపల్లి సదయ్య, బల్మూరి పద్మ, కనపర్తి వంశీధర్ రావు, గిర్ధావర్ సంతోష్ కుమార్, తిరుపతి, మున్సిపల్ సిబ్బంది రవి, శ్రీకాంత్, సాయి, ఏఎన్ఎం సరళ, మున్సిపల్ ఆర్పిలు, అంగన్ వాడి లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం ప్రజల వద్దకు ప్రజా పరిపాలన

**- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించిన సర్పంచ్ సిరికొండ బక్కా రావు**

**- స్పెషల్ ఆఫీసర్లు ప్రవీణ్ కుమార్, జి. శ్రీనివాస్**

**సూర్య ముత్తారం**



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన, అభయ హస్తం, ఆరు గ్యారెంటీల అమలుకై చేపట్టిన దరఖాస్తుల స్వీకరణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ పంచాయతీ ఆవరణంలో సర్పంచ్, అధికారులు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు దరఖాస్తు పత్రాలను సిద్ధం చేశారు. ఈ మేరకు గ్రామాల్లోని ఆరు గ్యారంటీలు, అభయ హస్తం లాంటి పథకాలకు అర్హులైన ప్రతి పౌరులు దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందాలని అధికారులు సూచించారు. కాగా ఈ దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని దరఖాస్తులను అందజేశారు. గ్రామ సర్పంచ్ బక్కారావు, స్పెషల్ ఆఫీసర్లు ప్రవీణ్ కుమార్, జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలనే ఈ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. తాహాశీల్దార్ బీ రాజేశ్వరి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ వేణుమాధవ్, గ్రామపంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిసెంబర్ 29న నిర్వహించాల్సిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్లు జెడ్పీ సి.ఈ.ఓ. శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికార యంత్రాంగం ప్రజా పాలన కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నందున ఇట్టి సమావేశం వాయిదా వేసినట్లు, తదుపరి తేదీ తెలియజేయడం జరుగుతుందని తెలిపారు.

# రాజకీయాలకు అతీతంగా ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య జగిత్యాల**



ఆరు గ్యారంటిలను అర్హత ప్రాతిపదికన రాజకీయాలకు అతీతంగా అమలు చేస్తామని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో గురువారం కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం ప్రాణాలు అర్పించిన ఘనత కాంగ్రెస్ నాయకులదని విద్యార్థులు, నిరుద్యోగ యువత బలిదానాలకు ముగింపు పలుకాలని, సోనియా గాంధీ తెలంగాణ ఏర్పాటు చేశారన్నారు. పదేళ్ల కాలంలో కెసిఆర్ తెలంగాణ ఉద్యమ లక్ష్యాలను నీరుగార్చి నియంతృత్వ ధోరణి తో పాలన సాగించారని, నియంతృత్వ పాలనకు ముగింపు పలుకాలని ప్రజలు కాంగ్రెస్ కు పట్టం కట్టారని అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మానిఫెస్టో 100 రోజుల్లో అమలు చేసేలా చర్యలు చేపడుతున్నామని, సోనియా గాంధీ జన్మ దినాన్ని పురస్కరించుకొని 48 గంటల్లో మహిళలకు ఆర్థిక సౌలభ్యం కోసం ఆర్టీసీ బస్సుల్లో ఉచిత సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కల్పించామన్నారు. గృహ జ్యోతి, చేయుత, రైతు భరోసా, మహా లక్ష్మి పథకం ల అమలును స్వాగతించాలి .కానీ లబ్ది దారుల్లో ఆందోళన కలిగించేలా చిలువలు, పలువలు గా ప్రచారం చేయడం విచారకరమన్నారు. ప్రతి కుటుంబానికి గృహ జ్యోతి కింద లబ్ది పొందుతారు. సిలిండర్, రైతు భరోసా, మహాలక్ష్మి పథకాల కోసం లబ్ది దారులు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. గతంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు, కొండలు గుట్టలు, రైతు బందు ఇచ్చారు. ఇకనైనా ప్రతిపక్షాలు వాస్తవంగా మాట్లాడాలన్నారు. కాంగ్రెస్ వస్తే పెన్షన్ రద్దు అయితయ్, ఇండ్లు రద్దు అయితయ్ అని ఎన్నికల్లో ప్రచారం చేశారని, 2014.బీడీల పీఎఫ్ ఉన్న వారికి కూడా పెన్షన్ ఇవ్వలేదు. కాంగ్రెస్ బీడీ కార్మికులకు ఏవిధమైన ఆంక్షలు లేకుండా పెన్షన్ ఇస్తామ న్నారు అని తెలిపారు. ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యల పై మాట్లాడుతూ బొగ్గు గని కార్మికుల సంఘం కు గౌరవాధ్యక్షురాలుగా ఉన్న సంఘం ఎన్నికల్లో పోటీ చేసే స్థానం కోల్పోయారని, గుర్తింపు కూడా రద్దు అయిందని, కవిత అనుమానం పెట్టుకోవాల్సిన అవసరం లేదు. ఆరు గ్యారంటీ అమలు చేసి తీరుతామన్నారు. కవిత ఐదేళ్ల కాలంలో చక్కెర ఫ్యాక్టరీ మూసివేసింది. మేము తెరిపిస్తాం. ఎమ్మెల్సీ కవిత.బతుకమ్మ ఆడితే నే హిందూ మతం పై గౌరవం వచ్చిందా అన్నారు. రామాలయం ఆక్రమణకాకుండా కాపాడిన, పోచమ్మ గుడి, హనుమాన్ గుడి ఎక్కడ కట్టిన నేను ఉన్నా, కవిత ఎక్కడ ఉన్నది, ఎన్నికలోస్తే ముస్లింలు కావాలి. వారి హక్కుల రక్షణకు మాట్లాడరు అనివిమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ లు గిరినాగభూషణం, తాటిపర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి, నాయకులు కొత్త మోహన్, బండ శంకర్, గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

**- మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. గురువారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో, గంగారం తో పాటు ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజనవేన సదయ్య, గంగారంలో నేదురు రమేష్ లు ఆవిష్కరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావమే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలను అందించాలని, అదేవిధంగా దేశానికి స్వాతంత్రం తీసుకొచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాబోయే పార్లమెంటు, స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు సమిష్టిగా, కలిసికట్టుగా పనిచేసి విజయం కోసం కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, పెద్దపల్లిలో ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో అభివృద్ధి జరుగుతుందని అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్. జిల్లా ప్రధాన కార్యదర్శి పులి ఇంద్రకరణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, సర్పంచ్ లు ఓరుగంటి కొమురయ్య గౌడ్, ఆకుల చిరంజీవి, నాయకులు బంగారు రమేష్, అల్లం దేవేందర్, మాదాసు సతీష్, పొట్యాల మొండయ్య,డొంకెన మొగిలి, బాల సమ్మయ్య, మొగిలి సదానందం, ఎండి కలిముద్దీన్,జనగామ రవి, అరెల్లి రమేష్, మేడి అశోక్ గౌడ్, నేదురు రమేష్, గుడ్ల సంపత్,రానవేన క్రాంతి, అటికం శంకర్ గౌడ్, సబ్బని రాజమల్లు,సోన్నాయి టెంకం శివరామకృష్ణ, రానవేన రవి, నోముల కిరణ్, జంగిలి రాజేష్,తగరపు రమేష్, ముసుకు సంజీవ్, రహీం, కనకయ్య, లింగయ్య, సురేష్, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అదనపు కలెక్టర్ కె. లక్ష్మీ కిరణ్**

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమం ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. లక్ష్మీ కిరణ్ అన్నారు. గురువారం హుజురాబాద్ పురపాలక సంఘం పరిధిలోని 1వ, 2వ, 3వ, 4వ వార్డులలో ప్రజాపాలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు చేసుకోవడంలో ఎలాంటి సందేహాలున్న అధికారులు నివృత్తి చేస్తారని అన్నారు. ఈ సందర్భంగా ఆమె మూడో వార్డులో జరిగే ప్రజాపాలన కార్యక్రమాన్ని సందర్శించి పరిశీలించారు. దరఖాస్తులు ఇవ్వడం కోసం వచ్చే ప్రజలకు అధికారులు చేసిన ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కాగా ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రతి వార్డులో నాలుగు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి మహాలక్ష్మీ పథకం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకం, గృహాజ్యోతి పథకం, చేయూత పథకాలలో లబ్ది పొందడానికి ఆయా వార్డుల ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఒకటవ వార్డులో 280 మంది, 2వ వార్డులో 240, 3వ వార్డులో 300, 4వ వార్డులో 250 మంది ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు చేసుకునేందుకు ప్రజలు క్యూలైన్లలో బారులు తీరారు. పట్టణంలోని 3వ వార్డులో నిర్వహించిన గ్రామ సభను హుజురాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్. రాజు, ప్రజా పాలన కార్యక్రమ ప్రత్యేక అధికారి పద్మావతి, పురపాలక చైర్ పర్సన్ గందె రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ ఎస్. సమ్మయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు బి. వనిత, బి. యాదగిరి నాయక్, ఎం. కుమార్ యాదవ్, పి. తిరుమల్ రెడ్డి, ఏఈఓ సతీష్ రెడ్డి, డాక్టర్ జరీనా, మేనేజర్ రాజా రామ్మోహన్ రాయ్, కిషన్ రావు, వినయ్, రాజు, రమేష్, కుమార్, వార్డుల ప్రత్యేక అధికారులు, ఇతర శాఖల అధికారులు, హుజురాబాద్ పురపాలక సంఘ వార్డు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన అభయహస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

**సూర్య వేములవాడ టౌన్**

రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్ర మంలో భాగంగా గురువారం పట్టణంలోని విలీన గ్రామమైన 3 వార్డ్ లక్ష్మీపురం, 4వార్డ్ ముదిరాజ్ సంఘ భవనం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు స్థానిక కౌన్సిలర్లు అధికారులతో కలిసి పాల్గొన్నరు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల కార్యక్ర మం 28-12-2023 నుండి 06-01-2024 వరకు రోజు నాలుగు వార్డులలో 6 వ తేదీ వరకు అన్ని వార్డులలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగు తుందని కావున ప్రజలం దరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలని కోరారు .తేదీ అయిపోయిన దరఖాస్తులు సమర్పించలేని వారు ఉంటే మున్సిపల్ కార్యాల యంలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మున్సిపల్ ఆధ్వర్యం లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి ప్రజలకు ప్రభుత్వం చేపట్టిన 5 గ్యారంటీల పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం శాసనసభ్యులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఈ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి ప్రజా పాలనలో మెరు గైన అభివృద్ధిని సాధించి తప్పకుండా 5 గ్యారంటీ లు అమలయ్యే విధంగా చూడాలని ఆన్నారు. ప్రజలకు దరఖాస్తుల విషయంలో ఏమైనా సమస్య ఉంటే మా దృష్టికి గాని అధికారుల దృష్టికి గాని తీసుకరావాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్ గౌడ్ ,ఎమ్మార్వో ఇన్చార్జ్ కమిషనర్ మహేష్ ,మేనేజర్ సంపత్ రెడ్డి , కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్,మారం కుమార్, నాయకులు,మున్సిపల్ వార్డు అధికారులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు,వివిధ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అన్న మీ వెంటే మేము

**సూర్య, సెంటినరీ కాలనీ 05**



సింగరేణి సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ముగిసిన తర్వాత ఆర్జీ-2 తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఐలి శ్రీనివాస్ ని కార్యకర్తలు కలిసి సంఘటితంగా సంఘం బలోపేతం కోసం భవిష్యత్తులో ముందుకెళ్దాం అని మద్దతు ప్రకటించారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల,లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ వారి అధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం..

**సూర్య,కోరుట్ల టౌన్**



గురువారం కోరుట్ల పట్టణంలోని పద్మశాలి కళ్యాణ భవనంలో కరీంనగర్ రేకుర్తి కంటి వైద్యశాల చైర్మన్ కొండా వేణు మూర్తి,వైస్ చైర్మన్ చిదుర సురేష్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల,లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ అధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించడం జరిగినది.ఈ శిబిరానికి సుమారు 75 మంది హాజరు కాగా వీరిలో చూపు సరిగా కనిపించక ఇబ్బంది పడుతున్న 32 మందిని పరీక్షల ద్వారా గుర్తించి వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి రేకుర్తికి క్లబ్ సహకారంతో స్వంత బస్సులో తీసుకువెళ్ళడం జరిగింది. ఈ శిబిరానికి అవసరమైన అన్ని సదుపాయాలు,భోజన వసతి కూడా క్లబ్ వారు ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల అధ్యక్షులు వనపర్తి చంద్రమోహన్, సెక్రెటరీ కుందారపు మహేందర్,ట్రేసరర్ కొండబత్తిని అనంత కృష్ణప్రసాద్,మహిళా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గ అధ్యక్షులు వనపర్తి రమ్య, సెక్రెటరీ కుందారపు ప్రేమలత, ట్రేసరర్ కొండబత్తిని రాధిక క్లబ్ సీనియర్ సభ్యులు గుంటుక చంద్ర ప్రకాష్,రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్,అల్లాడి ప్రవీణ్ కుమార్,ఎలిమిల్ల ఉషాకిరణ్,ఆడెపు మధు,చాప కిశోర్,పోల రఘునందన్,ఎక్కల్ దేవి సుధాకర్,ఎలిశెట్టి భూమారెడ్డి,పడాల నారాయణ గౌడ్,నల్ల గంగాధర్,చౌకి రమేశ్, పిడుగు గుణాకర్ రెడ్డి,చాప వందన,ఆడెపు కమల,పోల హిమబిందు,లియో క్లబ్ సభ్యులు గుంటుక రవిరాజ్,రీజియన్ సెక్రెటరీ ప్రసాద్,రేకుర్తి కంటి వైద్యులు డాక్టర్ ప్రభాకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరకాస్తు ఫారాలను అమ్ముతున్న మీ సేవా నిర్వాహకులు

**- మీ సేవాలపై చర్యలు తీసుకోవాలి మండల ప్రజలు**

**సూర్య కొడిమ్యాల:**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కుతున్న మీ సేవా నిర్వహకులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజలు ధరకాస్తు చేసుకునే ఫారాలు ఒక పక్క ప్రభుత్వమే నేరుగా ఉచితంగా అందిస్తామని గ్రామపంచాయతీ కార్యాలయం లో అందుబాటులో ఉంటాయి అని ఒక పక్క రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్నప్పటికీ కొడిమ్యాల మండలం లో వింత పరిస్థితి జరుగుతుంది. ప్రజలకు ప్రజా పాలన ధరకాస్తు ఫారాలు అందక మీ సేవా నిర్వహకులను సంప్రదిస్తున్నారు. దీంతో మీ సేవా నిర్వహకులు ఒక ధరకాస్తు ఫారానికి ఇరవై రూపాయల వరకు డబ్బులు పేద ప్రజల నుండి వసూలు చేస్తున్నారు. ఈ విశయం అధికారుల దృష్టికి వచ్చిన కూడా మాకు సంబంధం లేదు అనే రీతిలో వ్యవహరిస్తున్నారు.మండల అధికారుల వ్యవహారశైలి పై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా పాలన కార్యక్రమం జరిగే ఒక రోజు ముందు ధరకాస్తు ఫారాలు ప్రజలకు అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం చెబుతుంటే ఇక్కడ మాత్రం ఆ విధంగా జరగడం లేదు ధరకాస్తు ఫారాలు ఏ విధంగ అప్లై చేయాలి వాటికి ఐడి ప్రూఫ్స్ జతపరిచేవి ప్రజలకు అవగాహన కల్పించలేదు అని మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా ప్రజా పాలన ధరకాస్తు ఫారాలను అమ్ముతున్న మీ సేవా నిర్వహకుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దీని పై నిర్లక్షం గా వ్యవహరిస్తున్న మండల అధికారుల పై తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు స్థానిక ఎమ్మెల్యే ను జిల్లా అధికారులను, రాష్ట్ర ప్రభుత్వం ను కోరుతున్నారు.

పెద్దపల్లి జిల్లాలో కొనసాగుతున్న

# ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన పేద ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ,వార్డు సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. గురువారం పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మంథని అసెంబ్లీ నియోజకవర్గం కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో జూనియర్ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామ సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని స్థానిక ఎంపిడిఓ చదివి వినిపించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ,నూతన ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు పెద్దపల్లి జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న గ్రామ పంచాయతీలు మున్సిపాలిటీలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 43 బృందాలు, 1830 కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గురువారం నుంచి జనవరి 6వ తేదీ వరకు పని దినాలలో నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం గ్రామాల్లో, వార్డులలో ప్రజాపాలన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల నుంచి వివిధ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తామని, ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు. ప్రజా పాలన సభల నిర్వహణ సమయంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేశామని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాసకొండ లక్ష్మి, గ్రామ సర్పంచ్ ఆకుల ఓదెలు, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, డి.ఎల్.పి.ఓ రాంబాబు, కమాన్ పూర్ మండల తహసీల్దార్ మోహన్ రెడ్డి, ఎంపిడిఓ విజయ్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

**రామగిరి మండలంలో....**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్, ఆర్డీవో హనుమానాయక్ రామగిరి మండలంలోని బుధవారం పెట్,(రామయ్య పల్లి), సుందిళ్ల గ్రామాలలో స్థానిక సర్పంచ్‌లు దేవునూరి రజిత శ్రీనివాస్,దాసరి లక్ష్మీ రాయలింగు, ఎంపీడీఓ ఇనుముల రమేష్, ఎంఆర్ఓ రామచందర్ రావు,లతో కలిసి ఉదయం 8:00 గంటల నుండి ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం ప్రజల వద్ద నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ఆరు గ్యారెంటీ ల పథకాలతో ప్రజల కల నెరవేరుతుందని ఎంపీపీ ఆరెల్లి దేవక్క కొమురయ్య గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సీఐ వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ ,మైనింగ్ ఏ.డి సాయినాథ్,ఎంపీఓ కాటం భాస్కర్, డిప్యూటీ తహసీల్దార్ రాకేష్, దుర్గాప్రసాద్, ఏఈ లు రవికుమార్, శృతి, ఆర్ ఐ రాజబాబు, ఏవో మోహన్, మెడికల్ ఆఫీసర్స్ ప్రదీప్, చంద్ర శేఖర్, స్వరూప రాణి, మరియు అన్ని శాఖల అధికారులు, స్థానిక ఉప సర్పంచులు,వార్డు సభ్యులు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరించిన జువ్వాడి నర్సింగ రావు

**సూర్య,కోరుట్ల టౌన్**



గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ రావు పార్టీ కార్యాలయం వద్ద పతాకాన్ని ఆవిష్కరించి ఉత్సవాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ రావు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడింది కాంగ్రెస్ పార్టీ అని,దేశం నిర్మాణానికి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీ అని,తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఈరోజు తెలంగాణను పునర్ నిర్మించాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ప్రభుత్వం ప్రవేశపెట్టే కార్యక్రమాలను ప్రజల వద్దకు చేరేలా కార్యకర్తలు వారధిలా పని చేయాలని నర్సింగ రావు అన్నారు.ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ శాఖ అధ్యక్షులు తిరుమల గంగాధర్,కౌన్సిలర్ తిరుమల వసంత,బి సి సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్,మ్యాకల నర్సయ్య,దండవేని వెంకట్,ఎంబేరి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం,పేట భాస్కర్, సురేష్, అశోక్,కోరుట్ల పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్, ఖయ్యూమ్ భాయ్,సదుల వెంకటస్వామి,నేమూరి భూమయ్య, వాసం అజయ్, నజ్జు, వీరవత్తిని దశరథం,బన్న రాజేష్,అజీజ్, ముజబిత్, రమేష్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## లాయర్స్ క్రికెట్ ప్రపంచ కప్ పోటీలకు ఎంపికైన అన్వేష్ రెడ్డి.

**తెలంగాణ రాష్ట్రం నుండి ఎంపికైన ఏకైక వ్యక్తి**

**సూర్య, రాయికల్**



శ్రీలంక దేశం లోని కొలంబో లో ఈ నెల 28నుండి జనవరి6 వరకు జరుగనున్న న్యాయవాద (లాయర్స్) క్రికెట్ ప్రపంచ కప్-2023 పోటీలకు భారత జట్టు తరపున తెలంగాణ రాష్ట్రం నుండి రాయికల్ మండలంలోని అయోధ్య గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఏడ్మాల శారద కొండల్ రెడ్డి కూతురు శ్రీనిత భర్త ఏనుగు అన్వేష్ రెడ్డి ఎంపికయ్యారు.ఇండియన్ అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ తరపున తెలంగాణ రాష్ట్రం నుండి లాయర్స్ క్రికెట్ ప్రపంచ కప్ పోటీలకు ఎంపికైన ఏకైక వ్యక్తి అన్వేష్ రెడ్డి కావడం గమనార్హం.ఈ నెల 28 నుండి జరుగుతున్న లాయర్స్ ప్రపంచ కప్ క్రికెట్ పోటీల్లో భారత్,శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్,పాకిస్థాన్,బంగ్లాదేశ్ తో పాటు కామన్వెల్త్ జట్లు తలపడనున్నట్లు క్రీడాకారుడు లాయర్ అన్వేష్ రెడ్డి తెలిపారు.ప్రస్తుతం తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ క్రికెట్ టీమ్(%ూజాూ%) వైస్ కెప్టెన్ గా ఏనుగు అన్వేష్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. అన్వేష్ రెడ్డి స్వస్థలం కోరుట్ల మండలం జోగిని పెల్లి గ్రామం.కాగా అన్వేష్ రెడ్డి చిన్నతనం నుండే క్రికెట్ పై మక్కువ చూపిస్తు,ఓ పక్క చదువుతూనే, మరోపక్క క్రికెట్లో రాణిస్తున్నారు.గతంలో అండర్ 14,అండర్ 16,అండర్ 19 క్రికెట్ జట్లలో పాల్గొని,ఈనాడు ఛాంపియన్ ట్రోఫీ,తెలంగాణ క్రికెట్ ప్రీమియర్ లీగ్ టి 20లో సైతం రాణించి అందరి మన్ననలు పొందారు.ప్రస్తుతం శ్రీలంకలో జరిగే లాయర్స్ ప్రపంచ కప్ క్రికెట్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుండి ఒక్కడే ఎంపిక కావడం పట్ల రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు అన్వేష్ రెడ్డిని ఘనంగా సత్కరించారు.అన్వేష్ రెడ్డి ప్రస్తుతం సి.బి.రామ్మోహన్ రెడ్డి వద్ద హైకోర్టు న్యాయమూర్తిగా శిక్షణ పొందుతూ న్యాయవాదిగా వృత్తి నిర్వహిస్తున్నారు.

## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.

**- జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి,మండల ప్రత్యేక అధికారి జగన్మోహన్ రెడ్డి అన్నారు.రాయికల్ మండలం లోని చెర్ల కొండాపూర్,శ్రీరాంనగర్, ఒడ్డే లింగాపూర్,వస్తాపూర్,ఆలూరు గ్రామాలలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆలూరు గ్రామంలో ప్రజా పాలనలో ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తులను మండల ప్రత్యేక అధికారి జగన్ మోహన్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అశ్విని జాదవ్, ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్,తహసిల్దార్ ఎంఏ ఖయ్యూం, ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు,ప్రజా పాలన కార్యక్రమం ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగ రావు**

**సూర్య- కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం లక్ష్యమైనటువంటి పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉందని ఈ విషయంలో ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహించిన ప్రజలకు మేలు చేసే విషయంలో ఇబ్బంది పెట్టిన సహించేది లేదని కోరుట్ల నియోజకవర్గకాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు . గురువారం కోరుట్ల పట్టణంలో నిర్వహించిన ప్రజాపాలన సభల్లో భాగంగా వివిధ వార్డు, ల తో పాటు మండలంలోని జోగిని పెల్లి గ్రామంలో ఆర్డిఓ రాజేశ్వర్ తాసిల్దార్ కిషన్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్లతో కలిసి పర్యటించిన నరసింగ రావు అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని గతంలో అధికారం లో ఉన్న ప్రభుత్వం మారిందని ఈ విషయాన్ని అధికారులు గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్నటువంటి ఆరు గ్యారెంటీ స్కీముల విషయంలో అధికారులు ఎలాంటి అలసత్వం వహించరాదని ముఖ్యంగా మండల,మున్సిపల్ స్థాయి అధికారులు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని నర్సింగరావు సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ , కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం, పట్టణ కాంగ్రెస్ పార్టీ



ఉపాధ్యక్షుడునయీమ్ , దానవీని సాయమ్మ గంగ మల్లయ్య, అమరేందర్ , దుంపల నర్సు రాజనర్సయ్య ,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలనకు సంబంధించిన దరఖాస్తులను అర్హులయ్యే పథకానికి తప్పనిసరిగా దరఖాస్తు చేసుకుంటే రాబోయే రోజుల్లో అట్టి దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని పట్టణ ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**సూర్య-గోదావరిఖని:**

అర్హులైన పేదలకు ప్రభుత్వ పథకాలు అందించేందుకు ప్రజాపాలన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ బాపూజీ నగర్ లో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశం వివరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు పంపిన సందేశాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ నాగేశ్వర్ చదివి వినిపించారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని, డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు పని దినాలలో ప్రజా పాలన సభలు నిర్వహించేందుకు 4 బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఆయా డివిజన్ లలో నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమాలకు ప్రజలు వచ్చి దరఖాస్తులు సమర్పించాలని, వార్డు అధికారుల ద్వారా దరఖాస్తు ఫారంలు ప్రతి ఇంటికి సరఫరా



చేస్తున్నామని, దరఖాస్తుదారులు ముందస్తు గానే తమ దరఖాస్తును నింపి వార్డు సభ వద్దకు రావాలని సూచించారు. ప్రజా పాలన కార్యక్రమంలో మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, కుటుంబం నుంచి ఒకరు వచ్చి దరఖాస్తు చేస్తే సరిపోతుందని, అన్ని పథకాలకు సంబంధించి కుటుంబం యూనిట్ గా ఒక దరఖాస్తు మాత్రమే సమర్పించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచే 6 గ్యారెంటీ పథకాల అమలుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పించామని, ఆర్టీసీ బస్సుల సంఖ్య సైతం పెంచుతామని తెలిపారు. ప్రజలకు అనారోగ్య సమయంలో ఉపయోగంగా ఉండే విధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడం జరిగిందని చెప్పారు. ప్రజలు అధికారుల చుట్టూ తిరగకుండా ప్రజల దగ్గరికి అధికారులు వచ్చి దరఖాస్తులు స్వీకరించే విధంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, ఇందులో రైతు భరోసా, మహాలక్ష్మి పథకం, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత మొదలగు పథకాలను అర్హులైన పేదల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సిహెచ్.నాగేశ్వర్, మండల ప్రత్యేక అధికారులు శ్రీనివాసులు, మేరాజ్ మహమూద్, కార్పొరేటర్ మహంకాళి స్వామి, గోదావరిఖని వన్ టౌన్ సీఐ ప్రమోద్ రావు, ఎస్సై సుగుణాకర్, అర్బన్ మెప్మా పిడి రజిని ఇతర అధికారులు పాల్గొన్నారు.